VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సం 06832

సంపుటి 24 సంచిక 262 | విజయవాడ 30—12—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

బంగ్లా ప్రధానితో వాంగ్‌చుక్ చర్చలు

ఢాకా, డిసెంబరు 29

భూటాన్‌రాజు జిగ్మే సింఘేవాంగ్‌చుక్ బంగాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్‌తో నేటి ఉదయం తర్చలు జరిపారని పి. యస్. యస్. తెలియజేసింది.

ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచుకొని కలయికపై వారు తర్చలు జరిపారని తీలుస్తున్నది.

ప్రజాస్వామ్య విచ్ఛిన్నానికి ఉద్దేశించిన జె. పి. ఉద్యమం

గౌహతిలో శ్రీ చంద్రరాజేశ్వరరావు విమర్శ

గౌహతి, డిసెంబరు 29

దేశంలో ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసేందుకు గత 8 మాసాలుగా సర్వోదయ నాయకులు జయప్రకాశ్ నారాయణ్ హింసాయుత ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నిన్నయిక్కడి విమర్శించారు.

అస్సాం కమ్యూనిస్టు సమితి 10 వ మహాసభను ప్రారంభిస్తూ ఆయనపై విధంగా విమర్శించారు.

అభివృద్ధి విరోధక శక్తులతో కూడుకున్న జయప్రకాశ్ ఉద్యమం దేశంలో నియంతృత్వాన్ని స్థాపించడానికి ఉద్దేశించిన తన మరొకందుకు కాదని ఆయన వ్యక్తీకరించాడు.

తమ పార్టీ కాంగ్రెస్‌పార్టీకి శరతులతో కూడుకున్న తోడ్పాటును కొనసాగిస్తుందని శ్రీ రావు అన్నాడు.

అస్సాం కమ్యూనిస్టు సమితి 10 వ మహాసభకు మొత్తం 800 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

జయప్రకాశ్

పాట్నా, డిసెంబరు 29

బీహార్ ఉద్యమాన్ని బలపరచుతున్న రాజకీయపార్టీల జాతీయ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకుగాను సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ జనవరి 1 వ తేదీన ఇక్కడినుండి ఢిల్లీ వెళతాడు.

ఢిల్లీనుండి వచ్చేనెల 5, 6 తేదీలలో ఉజ్జయినిలో జరుగనున్న తరుణ శాంతి సమ్మేళనంలో పాల్గొనేందుకు జనవరి 4 న అక్కడకు జయప్రకాశ్ వెళతాడు.

జయప్రకాశ్ వాదన

శ్రీ మురహరి వ్యతిరేకత

విజయవాడ, డిసెంబరు 29

శాసనసభలను రద్దు కావాలని, శాసన సభ్యులు రాజీనామా చేయాలని జయప్రకాశ్ చేస్తున్న వాదనతో తాను అంగీకరించనని రాష్ట్రపర ఉపాధ్యక్షులు శ్రీ జి. మురహరి నిన్నయిక్కడ ప్రకటించాడు.

వత్రిశా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించారు. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ బలంతరంగా రాజీనామాలు చేయుంటే ప్రజాస్వామ్యం విజయవంతమయితే పార్లమెంటరీప్రజాస్వామ్యానికి వినత్తు ఏర్పడగలదన్నాడు.

శాసనసభలను వెనక్కు పిలిపించే అవకాశాన్ని రాజ్యాంగంలో కల్పించాలన్నారు.

రాజ్యసభ, లోక్‌సభ కార్యక్రమాలలో పూర్తుగు వుండాలని సూచిస్తూ ప్రస్తుతం రెండూ ఒకే సమయ చేస్తున్నాయనిఅన్నాడు.

(వి. వి.)

రాష్ట్రప్రభుత్వంచే విభిన్న అకాడమీలకు గ్రాంటుల పెంపు

హైదరాబాద్, డిసెంబరు 29

వివిధ అకాడమీలు తమ కార్యక్రమాలను నిర్వర్తించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వాటికిచ్చే వార్షిక గ్రాంటును పెంచు చేసింది.

సంగీత నాటకఅకాడమీకి రు.2.55 లక్షల నుండి రు. 4 లక్షలకు, లలితకళల అకాడమికి రు. 1.50 లక్షల నుండి రు. 2 లక్షలకు, పైన్సు అకాడమికి రు. 65 వేల నుండి రు. 1 లక్షకు, ఫోటోగ్రాఫి అకాడమికి రు. 10 వేల నుండి రు.25 వేలు వరకు గ్రాంటు పెంచడం జరిగింది

విశ్రాంతికి ప్రధాని పయనం

బొంబాయి సమీపంలోని ఎలిఫెంట్సు ఐలెండుకు

బొంబాయి, డిసెంబరు 29

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడకు 7మైళ్ళ దూరానగల సముద్రంలో వున్న ఎలిఫెంట్సు ఐలెండుకు విశ్రాంతికై వెళ్ళారు.

ఆమెవెంట ఆమె ఇద్దరు కుమారులు, కోడళ్ళు, మనుమలుకూడా వెళ్ళారు.

మహారాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి చేందిన హోవర్ క్రైరిన్ క్రాఫులో ఆ దీవికి వెళ్లారు.

బొంబాయిలో శ్రీమతిగాంధీ ఆదివారం కార్యక్రమం పూర్తిగా వ్యక్తిగతమైందని ఆమె వెంట నున్న ఒక ప్రతినిధి పి.టి.ఐ. విలేకరికి తెలిపాడు.

ఇద్దరు హరిజనుల అకలిచావు

—బీహారులో

బండా, డిసెంబరు 29

బండా జిల్లాలో యిద్దరు హరిజనులు ఆకలి చావులకు గురయ్యారు.

ముర్గాసూన్ గ్రామానికి చెందిన రామ్ చరణ, మాన్ హాబ్రి గ్రామానికి చెందిన భాదేలు ఆకలిబాధతో మరణించారని శాసనసభ్యులు శ్రీ లక్ష్మీప్రసాద్ వర్మ ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవినట్లయితే అనేక మంది మృత్యువాతపడే ప్రమాదమున్నదని శ్రీవర్మ హెచ్చరించారు

తిండిలేక ప్రజలు గడ్డితింటున్నారని ఆయన తెలిపాడు.

సోషలిస్టుపార్టీ మహాసభ ప్రారంభం

కోజికోడ్, డిసెంబర్ 29

సోషలిస్టుపార్టీ 4 రోజుల జాతీయ మహాసభ నేడిక్కడ ప్రారంభమయింది.

మహాసభకు వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు. పార్టీ పతాకాన్ని ఎగురవేయడంద్వారా అధ్యక్షులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మహాసభను ప్రారంభించారు.

దేశంలో ప్రస్తుత వ్యవస్థను కూలద్రోసేందుకు పార్టీ పట్టుబిందరు ప్రతిజ్ఞ తీసుకోవాలని ఫెర్నాండెజ్ యీ సందర్భగా ప్రసంగిస్తూ అన్నారు.

అంగోలా భవితవ్యంపై జనవరి10న చర్చలు

లూసాకా (జాంబియా), డిసెంబరు 29

అంగోలాభవిష్యంపై రాజ్యాంగ సంబంధమైన చర్చలు జనవరి 10వ తేదీన ఇక్కడ ప్రారంభమవుతాయని అంగోలా విముక్తి సంఘటన నాయకుడు నేడిక్కడ తెలిపాడు.

పోర్చుగీస్ నాయకులతో జనవరి 10 న అంగోలా విముక్తి పోరాటంలో పాల్గొంటున్న మూడుసంస్థలనాయకులు చర్చిస్తారని అన్నాడు.

శ్రీ చెన్నారెడ్డి హైద్రాబాదు రాక

హైద్రాబాదు, డిసెంబరు 29

ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ మర్రి చెన్నారెడ్డి ఢిల్లీనుండి నేడిక్కడకువచ్చారు. ఆయన రాష్ట్రంలో వది రోజులపాటు వుంటారు.

బేగంపేట విమానాశ్రయంలో శ్రీ చెన్నారెడ్డికి అనేక మంది కాంగ్రెసువాదులు, మంత్రులు, లెజిస్లేటర్లు స్వాగతం చెప్పారు.

బందీలుగా ప్రభుత్వ ఉన్నతాధికారులు

నికరాగ్వాలో గెరిల్లాలచే

మానాగువా (నికరాగ్వా), డిసెంబరు 29

నికరాగ్వా విదేశాంగమంత్రి, మరికొంత మంది ఉన్నతాధికారులను బందీలుగా పట్టుకున్న తీవ్రవాద గెరిల్లాలతో ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది.

ఈ ఉన్నతాధికారులు బందీలుగావున్న భవనంచుట్టు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది

40 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేసి 4 లక్షల పౌండ్లనగదు, ఒక విమానం యివ్వాలని గెరిల్లాలు కోరుతున్నారు. బందీలను కాల్చివేస్తామని, లేక యితర హెచ్చరికలను గెరిల్లాలు చేయలేదు

ఒక పెద్దబ్యాంక్ మాజీ అధ్యక్షుని ఇంట్లో ఉన్నతాధికారులు విందులో పాల్గొంటుండగా గెరిల్లాలు దాడిచేసి వారిని నిర్బంధించడం జరిగింది.

ఈ ఘటన జరిగిన వెంటనే దేశంలో మార్షల్‌లా ప్రభుత్వం ప్రకటించింది.

గార్షియా బిల్లుపై ఫోర్డు సంతకం

కొలాంబో, డిసెంబరు 29

డిగోగార్షియాలో వైనిక స్థావర నిర్మాణానికి సంబంధించిన బిల్లుపై అమెరికా అధ్యక్షులు గెరాల్డు ఫోర్డు నేడు సంతకం చేశారు.

బిల్లు ప్రకారం డిగోగార్షియాలో నౌకా స్థావరం నిర్మాణానికి 148 లక్షల డాలర్లు, విమానాశ్రయం మరమ్మత్తుకు 33 లక్షల డాలర్లు ఖర్చుచేయడం జరుగుతుంది

700 మంది స్మగ్లర్ల అరెస్టు

కలకత్తా, డిసెంబరు 29

స్మగ్లింగ్ నిరోధక నూతన చట్టం అమలులోకి వచ్చిన తర్వాత దేశమంతటా 700 మంది స్మగ్లర్లను అరెస్టుచేయడం జరిగిందని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ నేడిక్కడ అన్నారు.

విదేశీమారకద్రవ్యం తరిగి పోకుండా నిరోధించేందుకుగాను కొత్త చట్టంక్రింద స్మగ్లర్లను పెద్దసంఖ్యలో అరెస్టుచేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చిన శ్రీ ముఖర్జీ అన్నారు.

ఈ దాడి పలితంగా స్మగ్లింగ్ కొంత వరకు తగ్గించన్నారు. భారతదేశానికి ఉద్దేశించిన వస్తువులు దుబాయ్, హాంగ్ కాంగ్‌లో పేలుకుపోయినట్లు వచ్చిన వార్తలే యిందుకు నిదర్శనమన్నారు.

గౌతమలాలో విమాన ప్రమాదం

గౌతమలా, డిసెంబర్ 29

ఉత్తర గౌతమలాలో ఒక ప్రయాణీకుల విమానం కూలిపోవడంచేత, అందులో ప్రయాణంచేస్తున్న 21 మంది అమెరికన్ యాత్రికులు, వైమానిక సిబ్బంది మృతి చెందారు.

రాజకీయాలనుండి దీక్షిత్ విరమణ?

మదురై, డిసెంబర్ 28

ప్రస్తుతపార్లమెంటుపదవీకాలంముగిసిన తరువాత కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ రాజకీయాల నుండి విరమించుకో వచ్చును.

ఈ విషయాన్ని నేడు గాంధీగ్రామంలో జరిగిన స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ దీక్షిత్ వెల్లడించారు.

ఇటీవల ఆచార్య వినోబాభావే రాజకీయాల నుండి ఎప్పుడు విరమిస్తారని అడిగినప్పుడు ప్రస్తుత పార్లమెంటు 1976 లో పూర్తి అవుతుందని, అది నా రిటైర్‌మెంటుగా భావించాలని ఆయనతో చెప్పినట్లు శ్రీ దీక్షిత్ తెలిపారు.

రైల్వేలకు బొగ్గు సరఫరా మెరుగుపడని స్థితి

అంచనాల కమిటీ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 28

బొగ్గు కొరతమూలంగా గతసంవత్సరం నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ళను, బొగ్గు సరఫరా మెరుగు పడక పోవడంచేత త్వరలోపునరుద్ధరించే అవకాశంకన్పించడం లేదు.

ఇంధన మంత్రిత్వశాఖ (బొగ్గు విభాగం) అంచనాల కమిటీ నివేదికలో బొగ్గు అవసరాన్ని పూర్తిగా తీర్చనట్లు తెలపడంతోపాటు బొగ్గు వినియోగించే జౌళి మిల్లులు, ఉక్కు ఫ్యాక్టరీలు, గ్లాసుఫ్యాక్టరీలు నిలిచిపోకుండా బొగ్గుసరఫరా చేయడంవల్ల రైల్వేలు బొగ్గు కొరతను ఎదుర్కోవలసి వచ్చిందని తెలపడం జరగలేదు.

రైల్వేలు బొగ్గును వినియోగించు కొనడంతోపాటు, బొగ్గు రవాణాను నిర్వహించడవలసిన బాధ్యతవుండటంచేత యీ విధంగా జరిగింది.

బొగ్గు సరఫరా క్లిష్టంగావున్న పనియాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు తమ అవసరాలకు ఎక్కువగా కోరడంవలన కూడా యీ సమస్య మరింత తీవ్రంగా మారుతున్నదని తెలిపారు.

బొగ్గు సరఫరా మెరుగుపడుతుందని రైల్వేవర్గాలు యు. ఎస్. ఐ. విలేకరికి తెల్పాయి.

ఇంధనం మంత్రిత్వశాఖ (బొగ్గుఖనిగం) అంచనాకమిటీకి రైల్వేలకు బొగ్గు అవసరాన్ని పూర్తిగా తీర్చనట్లు తెలపడంతోపాటు బొగ్గు వినియోగించే జౌళి మిల్లులు, ఉక్కు ఫ్యాక్టరీలు, గ్లాసుఫ్యాక్టరీలు నిలిచిపోకుండా బొగ్గుసరఫరా చేయడంవల్ల రైల్వేలు బొగ్గు కొరతను ఎదుర్కోవలసి వచ్చిందని తెలపడం జరగలేదు.

రైల్వేలు బొగ్గును వినియోగించు కొనడంతోపాటు, బొగ్గు రవాణాను నిర్వహించడవలసిన బాధ్యతవుండటంచేత యీ విధంగా జరిగింది.

బొగ్గు సరఫరా క్లిష్టంగావున్న పనియాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు తమ అవసరాలకు ఎక్కువగా కోరడంవలన కూడా యీ సమస్య మరింత తీవ్రంగా మారుతున్నదని తెలిపారు.

కాంగ్రెస్‌లో నైతిక విలువల లోపం

—వెంకటనారాయణ

హైదరాబాద్, డిసెంబరు 29

కాంగ్రెసుపార్టీకి ప్రణాళిక, కార్యక్రమాల కొరతలేదని, అయితే నైతిక విలువలు లేకపోవడమే దానికున్న లోటని ఎ.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకట నారాయణ నిన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడ ఏర్పాటైన ఒక సభలో ప్రసంగిస్తూ, యితరులనువిమర్శించే వారు ఆత్మపరిశోధన చేసుకోవాలని ఆయన అన్నారు.

ముఖాలు, కులాల ఆధారంగా ప్రభుత్వాలను కూలదోసుకోవడం కాంగ్రెసు వాదులకు అలవాటయిందన్నారు.

ఒక కాంగ్రెసువాది ఒక పనిచేసి పెడ్తేందుకు ఎంత డబ్బు తీసుకున్నారో ప్రజలకు తెలుసు ప్రజల మనస్సు చూస్తున్నారు. కుంభకోణాలు రోజుల్లో మనం ఎయినిస్తున్నాం" అని శ్రీ వెంకటనారాయణ అన్నారు.

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ముగుస్తున్న సంవత్సరం

యు. యన్. ఐ. సమీక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 29

స్వాతంత్ర్యానంతర కాలంలో చరిత్రలో అత్యంత చీకటి సంవత్సరంగా పేర్కొనబడిన 1974 వ సంవత్సరం వెళ్ళిపోతున్నందుకు దేశానికి కొంతవారం తగ్గినట్లు అవుతుంది ఈ సంవత్సరకాలంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గతంలో ఎన్నడూలేని యిబ్బందులు ఎదురయ్యాయి. ప్రతి కుటుంబం, ప్రభుత్వం కూడా యీ సంవత్సర కాలంలో ఎన్నో యిబ్బందులకు గురయ్యాయి.

రానున్న సంవత్సరంలో కూడా అంత మార్పు కానరానప్పటికీ, దరల పెరుగుదల, 1974 వ సంవత్సరం అంతికి తగ్గుముఖం పట్టినట్లు కనబడుతోంది. అయితే యీ పరిస్థితి ఎంతకాలం స్థిరంగా వుండుందనేది యిప్పుడప్పుడే చెప్పడం కష్టం. రాబోయేరోజులు అగాధంగా వున్నాయి. ప్రభుత్వరంగ ఉత్పత్తులలో కొంత అభివృద్ధి వుంది. మొత్తం మీద 1975 వ సంవత్సరం అగాధమైన సంవత్సరంగా ప్రారంభమౌతోంది.

1973 - 74 వ సంవత్సరం రిజర్వు బ్యాంకు ద్రవ్య - ఆర్థిక నివేదికలో ప్రధానంగా ద్రవ్యోల్బణంతో కూడిన స్వభావం కొనసాగుతుందని తెలియజేసింది.

రెండు సంవత్సరాల్లో 50 శాతం దరలు పెరగడం ఎన్నడూ కలివిని ఎరగని విషయం. ఆహార ధాన్యాలకు, యితర అత్యవసర సరుకులకు తీవ్ర సంక్షోభం ఏర్పడింది ఉత్పత్తి రేటు స్తంభించిపోయింది. వీటికితోడు వేరదలు, అనావృష్టి, యితర ప్రకృతివిపరీతాలు సంభవించాయి.

దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నమై పోయే స్థితిలో ఆర్థిక, రాజకీయ ఉద్రిక్తతలు నెర్పడ్డాయి

ఇదే సంవత్సరంలో రెండు కేంద్ర బడ్జెట్లు, రెండు రైల్వే బడ్జెటు ప్రవేశపెట్టబడ్డాయి. గతంలో ఎన్నడూ ఎరుగని స్థాయిలో రు. 900 కోట్లు ఎన్నులు విధించబడ్డాయి ప్రణాళికా క్రమం కూలిపోయింది విద్యుద్యోగం వివరీతంగా పెరిగిపోయింది. పారిశ్రామిక అశాంతి ఏర్పడింది.

1973 బోకు ధరల సూచీలో 19.2 శాతం పెరిగింది. 1973 డిసెంబరు 29 కి ధరల సూచీ 1972 డిసెంబరు కంటే 26 శాతం పెరిగిపోయింది. 1974 అక్టోబరు నాటికి మరో 26.1 శాతం ధరలసూచీ అధికంగా పెరిగింది.

అయితే ప్రభుత్వం 1974 జూలైనుండి తీసుకున్న ద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యల వల్ల, సెప్టెంబరు 21. నవంబరు 23 తేదీల మధ్య బోకు ధరల సూచీ 3.1 శాతం తగ్గినట్లు అధికార వర్గాలు తెలియ జేశాయి

గత ధరలతో పోల్చినప్పుడు, యీ తగ్గుదల కొంతవరకు ప్రశంసనీయమే అయినా; ధరలస్థాయి యింకా ఎక్కువగానేవుంది. 1974 నవంబరు 23 వ తేదీతో అంతమైన వారంలో అన్నివరుసల ధరల స్థాయి 820 వుంది. సంవత్సరం క్రితం వున్న ధరల స్థాయి 260.3 మాత్రమే. ఆహార ధాన్యాల ధరల సూచీ 424.6 నుండి 414.5 కి తగ్గింది. కాని యీ ధరలు కూడా చాలా ఎక్కువే.

ఇదే కాలంలో ఉత్పత్తిదారుల ధరల సూచీ 260.3 నుండి 258.6 కి నామమాత్రంగా తగ్గింది. ఇంధనం, విద్యుచ్ఛక్తి, కందెన తైలాల ధరల సూచీ మార్పు లేకుండా 318.6 వద్ద నిలిచివుంది పారిశ్రామిక ముడిసరుకుల ధరలు మాత్రం 317.4 నుండి 321.2 కి పెరిగాయి

ఈ సంవత్సరం ప్రారంభంలో అకాశాలకంటూతూ పెరిగిన ధరలు పైపైరంగా తగ్గడం అంటే, అతి కొద్దిపాటి తగ్గుదల మాత్రమే అని రిజర్వుబ్యాంకు నివేదిక తెలియచేసింది

ఈ తగ్గుదల యింకా నిలిచివుందాడు స్థాయికి చేరుకోలేదని కూడా తెలిపింది

1973 లో ఆర్థిక వ్యవస్థలో మొత్తం పైన అభివృద్ధి రేటు తీవ్రంగా పడిపోయింది 1974 లో యింకా తీవ్రంగా పడిపోయింది.

వర్షాలు లేకపోవడంవల్ల 1974 లో వ్యవసాయ ఉత్పత్తులు బాగా తగ్గాయి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సంక్షోభంవల్ల పారిశ్రామిక ఉత్పత్తి నిలిచిపోయింది.

1973-74 లో జాతీయ అభివృద్ధి రేటు 6 శాతం వుంటుందని ఆర్థిక మంత్రిత్వశాఖ 1974 ప్రభువరిలో ప్రకటించిన ఆర్థిక సర్వే నివేదికలో తెలియచేయగా, రిజర్వు బ్యాంకు అదాగా వేసిన అంచనాలో జాతీయ అభివృద్ధి రేటు వాస్తు బాగానికి మించి వుండదని తెలిపింది.

వాస్తవ ప్రణాళికా కాలంలో వార్షిక జాతీయాదాయం అభివృద్ధి రేటు 5.7 శాతం వుండాలని నిర్ణయించారు. వాస్తవంగా 3.1-3.5 శాతానికి మించిలేదని ఆ అంచనాలో తెలియజేయబడింది.

1974 వ సంవత్సరంలో ప్రత్యేకించి ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యం మొదట 11.80 కోట్లటన్నులుగా నిర్ణయించినా, వచ్చే మార్చి నెలాఖరువరకు 10.40, 11.10 కోట్ల టన్నుల మధ్య వుంటుందని అధికార వర్గాలు రకరకాలుగా అంచనాలు వేస్తున్నారు.

ఇదే సంవత్సరంలో కొన్ని రాష్ట్రాలలో వరదలు, మరికొన్ని రాష్ట్రాలలో వర్షాభావం వల్ల అనేక రాష్ట్రాలలో జరిపినంటలు దెబ్బతిని పోయాయి అంతేకాకుండా రాష్ట్రాలలో ఆహార ధాన్యాలు దాచివేయడాన్ని నర్వవసానంగా కరిస్పవంట 6 కోట్ల టన్నులకు మించివుండదని, గతంలోకంటే 70 లక్షల టన్నులు తక్కువ అని అంచనా వేయబడింది. అయితే రాబోయేరోజుల్లో, శీతాకాలం హఠాత్తుగా వర్షాలు కురిసినందువల్ల రాబోయేరోజులు బాగానే వుండవచ్చునని భావింపబడుతోంది.

ఆహార ధాన్యాల కొరత, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ దెబ్బ తినిపోవడంతో, సంక్షోభాన్నుండి బయటపడేందుకై విదేశీ మారకం పరిస్థితి తీవ్రంగా వున్నప్పటికీ, విదేశాలనుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవలసివచ్చింది. 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు బర్మాలోయిలోయాయనీ, మొత్తం పైన 1975 మార్చి నాటికి 75 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవలసివుంటుందనీ నివేదిక అలో సూచింపబడింది. ఈ దిగుమతులన్నీ వాణిజ్య షరతులపైనే తెచ్చుకోవలసి వచ్చిందని కూడా తెలిపాడు.

1974-75 సంవత్సరంలో ప్రభుత్వ ధాన్యసేకరణ విధానంకూడా దెబ్బతింది. ప్రభుత్వ కొత్త గోదుమల విధానం క్రింద 1974-75 రాబి పంట మార్కెటింగ్ సీజన్‌లో గోదుమల బోకు వ్యాపారాన్ని చేపట్టనని ప్రాథమికంగా ప్రకటించినా, తర్వాత దానికి స్వస్తి చెప్పింది. ప్రభుత్వ స్థానంలో ప్రైవేటు గుత్త వ్యాపారస్తులు, సహకార సంస్థలు గోదుమల కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతించింది. పై సంస్థలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతించింది. పై సంస్థలు కొనుగోలు చేసిన గోదుమలలో 50 శాతం క్వింటాల్ రు. 100 చొప్పున ప్రభుత్వానికి యివ్వాలనీ, మిగతా గోదుమలు మార్కెటు రేటుకు అమ్ముకోవచ్చునని అనుమతించింది.

బహిరంగ మార్కెటులో గోదుమధరలు విపరీతంగా పెరగడంతో, కేంద్రప్రభుత్వం అత్యవసర సరుకుల చట్టంక్రింద కింటాల్ గోదుమలు రాష్ట్రాలమధ్యన. 150 కి మించి అమ్మరాదని 1974 జూన్ 6వ తేదీన మిగులు రాష్ట్రాలైన హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో పరిమితి విధించింది.

1973 వ సంవత్సరంలో మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి నిలిచిపోయింది. 1974 మొదటి ఆరుమాసాల్లో ఆ ఉత్పత్తి యింకా పడిపోయింది. 1973-74 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తి 200.8 అంటే అంతకు ముందు సంవత్సరం కంటె 0.5 శాతం మాత్రమే నామమాత్రమైన పెరుగుదల వుంది. 1972-73 వ సంవత్సరంలో 1971-72 లో కంటె 5.3 శాతం పెరుగుదల వుంది

ప్రభుత్వ రంగంలోని భారీ విద్యుత్ పరిశ్రమ, విద్యుచ్ఛక్తేతర ఇంజనీరింగ్ పరిశ్రమల ఫ్యాక్టరీలలో ఉత్పత్తిలో మాత్రం పెరుగుదలవుంది.

పారిశ్రామిక పరికరాల ఫ్యాక్టరీలు మినహా, మిగతా పరిశ్రమలలో ఉత్పత్తి నిలిచిపోయింది. ప్రధాన రంగాలైన ఉక్కు, బొగ్గు, నాన్ ఫెర్రస్‌లోహ పరిశ్రమలు.

(మిగతా 2వ పేజీలో)

భారత్‌చే 6 విత్తెట్లకు 206 పరుగులు

కలకత్తా, డిసెంబరు 29

ఇక్కడ జరుగుతున్న మూడవ టెస్ట్ ఆట నేడు మూడవరోజున విశ్వనాథ్ ప్రతిభవల్ల భారత్‌జట్టు గెలిచే అవకాశం మిగిలిఉంది. రెండు వికెట్లుపడిపోయిన తరువాత వచ్చిన విశ్వనాథ్ 75 పరుగులతో ఆజేయుడుగా ఉన్నాడు. ఇంజనీర్ కూడా బ్రహ్మాండంగా బాట్ చేసి 61పరుగులకు ఔటయ్యాడు ఆట ముగిసే సమయానికి భారత్ జట్టు 6 వికెట్లు నష్టపోయి 206 పరుగులు చేసింది

దీనికి వెస్టిండీస్‌పై 193 పరుగుల ఆధిక్యతతో, 4 వికెట్లతో ఉంది. మంగళవారంనాడు మరొక్క 50 పరుగులుచేస్తే గెలిచే అవకాశాలు ఉంటాయి. ఈరోజుకే 250 పరుగుల ఆధిక్యత భారత్ జట్టు సంపాదించి ఉండేది. కాని అలా జరగక పోవడానికి రెండు కారణాలున్నాయి. మొదటిది ఇద్దరు అటగాళ్ల పరికితనంతో కూడిన బాటింగ్ చేయడం, రెండవది వెస్టిండీస్ జట్టు పటిష్టమైన ఫీల్డింగ్.

ఇంజనీర్, విశ్వనాథ్‌లు కలసి తమ 108 విలువైన ఆటలో మూడవ వికెట్‌కు 74 పరుగులు సంపాదించారు. ఆరవ వికెట్‌కు 40 పరుగులు సంపాదించడానికి విశ్వనాథ్‌కు మదన్‌లాల్ సహాయపడ్డాడు

పటౌడీ జాన్ టెస్ట్ క్రికెట్‌కు వరివన నని మరొక్కసారి రుజువు చేయగలిగాడు. విక్టెట్ బౌలింగ్‌లో నిశ్చర తీసుకున్న పటౌడీ అంతి బౌలింగ్‌లోనే హుండర్‌కు కాచ్ యిచ్చాడు. పరగ్గా గైక్వాడ్‌ది హేదా ఇదే పరిస్థితి.గిప్స్ చేతిలో ఔటయ్యాడు

సురీందర్‌నాయక్ రాయ్ ఫ్రెజర్స్ కాచ్‌కు గురయ్యాడు. పార్థసారథి తక్కువ అని తెలిసి తక్కువ అనంచల్ల పరుగు లేనప్పటికీ, పరుగు సాధించలేకపోయాడు రనవుట్ అయ్యాడు.

స్కోరు బోర్డు ఈ విధంగా ఉంది: సురీందర్‌నాయక్ 6, ఇంజనీర్ 61, తక్కువ 9, విశ్వనాథ్(బాటింగ్)75, పటౌడీ 8, గైక్వాడ్ 4, మదన్‌లాల్ 15, గౌరి (బాటింగ్) 0, ఎక్స్‌ట్రాలు 23.

మాస్కోలో ఈజిప్టు నాయకుల చర్చలు

మాస్కో, డిసెంబరు 29

ఈజిప్టు ఉన్నతాధికార ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ సోవియట్ నాయకులతో చర్చలను ప్రారంభించింది.

పరస్పర ప్రయోజనం కలిగిన అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకునేందుకు ఈజిప్టు విదేశాంగ మంత్రి ఇస్మాయిల్‌ఫామి. యుద్ధ మంత్రి గామసీ వచ్చారని మాస్కో రేడియో తెలిపింది.

గోగుతో పేపర్

పశ్చిమగోదావరి, డిసెంబరు 29

గోగు (ప్రెస్టా)తో పేపరు తయారుచేసే ఎర్రదిని శ్రీకాకుళంలో కనుగొన్నారు. అర్థ దీనికి కృతజ్ఞతలు వచ్చిన సాంకేతిక నిపుణుడు ఈ విద్యదిని కనిపెట్టాడు.

పరిశ్రమశాఖ డైరెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ యీ విషయాన్ని ఎల్లడించారు కోటి రూపాయల ఖర్చుతో ఒక ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుందని, ఇది సాలిన రెండువేల అయిదు వందల టన్నుల పేపరు తయారీ చేస్తుందని ఆయన తెలిపాడు.

ఈ పరిశ్రమను పరిశ్రమల శాఖ ఆమోదించిందని కూడా తెలిపాడు

శ్రీకాకుళం జిల్లాలో 64 వేల హెక్టార్ల భూమిలో గోగు ఎండిందబడుతున్నదని చెప్పాడు.

గడ్డి, వేస్ట్ పేపర్ మొదలైన రాటిని ఉపయోగించి పేపర్ తయారీ చేసే అయిదు మినీపేపర్ ఫ్యాక్టరీలను నిర్మించే పథకాలకు పరిశ్రమశాఖ అనుమతించిందన్నారు

రోజుకు టన్ను పేపర్ తయారీ చేసే ఒక పేపర్ ఫ్యాక్టరీని నెల్లూరులో నెలకొల్పుతారని శ్రీ కృష్ణన్ తెలిపాడు.

నేపాల్ రాచలసిందిగా ప్రవాసంలో వున్నవారికి విజ్ఞప్తి

కాఠ్మండు, డిసెంబరు 28

నేపాల్‌రాజు బీరేందర్‌సింగ్ రాజ్యాంగ దినాన్ని పురస్కరించుకుని ప్రసంగం చెయ్యనున్న వ్యక్తిగా నేపాల్ వెలుపల వున్న మిత్రులు, సహచరులు భాగ్యంయుకు రావలసిందిగా నేపాల్ కాంగ్రెసు నాయకుడు, మాజీ డిప్యూటీ ప్రధానమంత్రి జనరల్ సువర్ణ షంషేరి నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశాడు.

డిసెంబరు 18 వ రాజు చేసిన ప్రసంగం దేశ ప్రస్తుత అవసరాలకు, ప్రజల వాంఛలకు అనుగుణంగా వుందని షంషేర్ చెప్పాడు.

దేశంలో రాజ్యాంగ సంస్కరణలు సిపార్సుకై త్వరలోనే ఒక కమిషన్‌ను ఏర్పాటుచేస్తానని ఆయన చెప్పారని, ఆయన తెలిపాడు. అందుచేత, ఆయన మాటలపట్ల విశ్వాసం వుంది, దేశంపట్ల ప్రేమాభిమానాలు కలవారందరూ తిరిగి దేశానికి రావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశాడు.

భారతదేశంలోను, యితర ప్రాంతాలలోను ప్రవాసంలోవున్న నేపాల్ రాజకీయ నాయకులకు క్షమాదానప్రకటనగా పత్రికలు దానికి వ్యాఖ్యానం చేశాయి.

కృష్ణాజిల్లాలో హరిజనులపై అత్యాచారాలు : వ్యవసాయ కార్మికసంఘ నాయకుని ఖండన

విజయవాడ, డిసెంబరు 29

కృష్ణాజిల్లాలో హరిజనులపై సాగుతున్న దుర్మార్గాలను జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ కాకుమాను దేవసుందరరావు నేడు ఒకప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

ఆ ప్రకటన ఇలా వుంది:

దివిసీలూకా మంత్రిపాలెంగ్రామంలో సానివ

విశాలాంధ్ర

1974 డిసెంబరు 30 సోమవారం

పాత్రికేయ ఉద్యమంపై యజమానుల దాడి

అఖిలభారత పాత్రికేయుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. బి. కోల్సేను బొంబాయిలోని 'ఫ్రీ ప్రెస్' గ్రూపు పత్రికల యాజమాన్యాన్ని యిటీవల ఉద్యోగంనుండి తొలగించింది. ఇదేనా శ్రీ కోల్సేకు, ఆయన ప్రత్యేక విలేకరిగా పని చేస్తున్న పత్రికల యాజమాన్యానికి సంబంధించిన సమస్యగానైనా; ప్రగతిశీల పాత్రికేయ ఉద్యమంపై బడా పత్రికల యజమానులు యిటీవల కొన్ని సంవత్సరాలుగా సాగిస్తున్న అప్రకటిత దాడులో భాగంగానే యీ సమస్యను పరిగణించాలి.

శ్రీ కోల్సేను బర్తరఫ్ చేస్తూ 'ఫ్రీ ప్రెస్' యాజమాన్యం జారీ చేసిన ఫర్మానాలో చూపించిన కారణాలేవీ అసలు కారణాలే కావు; పాత్రికేయ ఉద్యమంలో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రముఖ అధ్యక్షులుగా, గత లో ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ నాయకత్వ స్థానంలో వుంటూ కీలక పాత్ర నిర్వహిస్తున్న శ్రీ కోల్సేనుపట్ల ఏదోవిధంగా ఉద్యోగంనుండి తొలగించి తద్వారా ఉద్యమాన్ని దెబ్బతీయడమే దురుద్దేశ్యంగా పెట్టుకొని వెలికినసాక్షులు మాత్రమే

ఇదివరలోకూడా జర్నలిస్టుల ఫెడరేషన్ పత్రిక సంపాదకులుగా, ప్రచురణకర్తగా ఆయన వ్యవహరిస్తూండగా లేని అభ్యంతరం కొద్ది నెలల క్రితమే ప్రారంభించబడిన 'క్లారిటీ' పత్రికతో ఆయనకు గల సంబంధం యిప్పుడే 'ఫ్రీ ప్రెస్' యాజమాన్యానికి అభ్యంతరకరంగా తోచటం యాదృచ్ఛికమా? కనీసం యిలాంటి వేదీ లేకుండానే గతంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా వున్న సీనియర్ విలేకరి శ్రీ బి. ఆర్. వాట్స్‌పై గుత్త పెట్టుబడిదార్ల పత్రికా యజమానుల వత్తిడి కారణంగా పి. టి. ఐ. యాజమాన్యంకక్షపూరితమైన బదిలీలు,ఇతర కార్మిక వ్యతిరేక చర్యలుతీసుకోడం, అందుకునిరసనగా ఆయనయిటీవలే రాజీనామా చేయడం యీ సందర్భంగా గుర్తు చేసుకొన్నపుడు పత్రికా యజమానుల దాడి స్వభావం బాగా వెల్లడిఅవుతుంది.

అహ్మదాబాద్ మహాసభలో మూడేండ్లక్రితం వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఖచ్చితమైన గుత్త వ్యతిరేక వైఖరి తీసుకొని పత్రికా యాజమాన్య వికేంద్రీకరణకై ఆందోళనా కార్యక్రమాన్ని చేపట్టినప్పటినుండి యజమానులు జర్నలిస్టుల ఉద్యమంపై మొత్తంగానూ, నాయకులపై వ్యక్తిగతంగానూ అనేక రూపాల్లో దాడులు ప్రారంభించిన విషయం గమనార్హం. ఒకవైపు తమ కనుకూలమైన వారిచే పోటీ యూనియన్లు పెట్టించడంద్వారా ఉద్యమాన్ని బలహీనపరచే ఎత్తుగడలు, మరోవైపు ఫెడరేషన్ నాయకులు, కార్యకర్తలపై పగనాధింపు చర్యలు యజమానులు చేపట్టారు. కొత్తగా వేతనసంఘ నియామకంలో యజమానుల వైఖరితో వెలిసిన పాత్రికేయుల సంఘం (యన్. యు. జె) ప్రాతినిధ్యం విషయమై పెడుతున్న మడతపేచీలు, ఫలితంగా జరుగుతున్న జాప్యం, యిప్పుడు శ్రీ కోల్సే బర్తరఫ్ యివన్నీ యీ ద్విముఖదాడిలో భాగాలే. ప్రగతిశీల పత్రికా ఉద్యోగులు - జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు - కలిసి యజమానుల యీ దాడులను త్రిప్పి కొట్టడానికి సమైక్య ఉద్యమాన్ని మరింత బలవత్తరం చేయడం అవసరం.

వ్యవసాయ కార్మిక సమీకరణ

— తక్షణ కర్తవ్యాలు

భారత దేశంలో మొదటి నుంచి వ్యవసాయ కార్మికులను సమీకరించి వారికి సంఘాలను ఏర్పాటుచేసి. వారిపోరాటాలలో నాయకత్వం వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అనేక రాష్ట్రాలలో గత ముప్పై సంవత్సరాల నుంచి వారి సంఘాలు పెద్దఎత్తుగా మారాలో 1968 సంవత్సరంలో మొట్ట మొదటి సారిగా వారికి దేశ వ్యాపిత సంస్థను (భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్‌ను) స్థాపించిన ఘనత కూడా కమ్యూనిస్టుపార్టిదే

పార్టి పదవ మహాసభ జరుగుచున్న సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాన్ని ముమ్మరంగా వ్యవసాయ కార్మిక వర్గంలో ప్రచారం చేసి వారిని సమీకరించవలసిన ప్రాముఖ్యత ఎంతేని వున్నది. పల్లెపల్లెలో. వాడవాడలా మన సందేశాన్ని వారికి వివరించాలి. వారి కోసం ముందుండి. వారిని సమీకరించి పోరాడే పార్టీగా, వారి విముక్తికోసం వారిని నడిపించే పార్టీగా మనం వారిని ఉత్తేజపరచాలి. మహాసభకు వారి శక్తి కొలిచి వివారివ్వటం, అమ్నిటికంటే వెలాదిగా, కుటుంబాలకు కుటుంబాలే మహాసభ ఆఖరు రోజున తరలి రావటం వారి లక్ష్యంకావాలి.

ఇదే సందర్భంలో అత్యవసర సమస్యలు మనముందున్నాయి. వాటి విషయం మనం ఎమాత్రం బాగుచేయకూడదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఐదుఎకరాముల పంపక కార్యక్రమం, డిసెంబరు నెలాఖరుకు పూర్తి చేస్తామని. భూసంస్కరణలను అమలు జరిపిస్తామని ప్రకటించారు. గత ముప్పై సంవత్సరాలుగా యీ సమస్యలపై మనం ఎన్నో త్యాగాలు చేసి పోరాడాము. వ్యవసాయ కార్మిక సంఘానికి సంబంధించి యిది అత్యంత ప్రాముఖ్యమైన విషయాలు.

ప్రభుత్వం భూసంస్కరణల చట్టాన్ని జనవరి 1 నుండి అమలు జరుపుటకు కార్యక్రమాన్ని ప్రకటించింది. దీనికి కొన్ని లొట్టిలున్నాయి కూడా ఏర్పాటు చేసింది. ఈ చట్టం ప్రభుత్వమే అమలు జరుపుతుంది కనుక కోపటం సరిగాదు. ఈ సమస్యపై గొప్ప ప్రజా సమీకరణ సాగాలి భూసంస్కరణల అమలుకు అంగీకరించే ప్రజా సంఘాలు, పక్షాలు, వ్యక్తులను విస్తృత ప్రాతిపదికపై సమీకరించాలి. నిర్దిష్ట కార్యక్రమంతో మనం ముందుకు సాగాలి. అదే విధంగా ఐదుకు పంపక విషయంలోను మనం దారవతో కార్యక్రమాన్ని చేపట్టాలి.

తక్షణ సమస్యలపై సమన్వయ కార్యక్రమం

ఈ సమస్యలపై పార్టీ కాంగ్రెసు కార్యక్రమాన్ని తోడింది శీఘ్రమైన ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని సాగించాలి వ్యవసాయ కార్మిక వర్గాన్నంతా ఐక్యపరచి యీ కార్యక్రమము తీసుకరావటానికి కృషి సాగాలి మన ప్రచారంలో సాధారణ కార్యక్రమంతోపాటు, అయా గ్రామాలలో నిర్దిష్ట సమస్యలను కార్యక్రమాన్ని తీసుకొని వాటిపై సమీకరించి కార్యాచరణను తయారుచేయాలి

వ్యవసాయ కార్మికులు ఇండ్ల స్థలాల కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఎంతో కాలంనుండి పనిచేస్తూ వచ్చింది. కాని యీనాటికి గత యిరవై ముప్పై సంవత్సరాలనుండి పరిష్కారం కాకుండా వున్న గ్రామాలు ఎన్నో వున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక గ్రామాలలో భూస్వాములు, ధనికరైతులకు అనుకూలంగా ప్రవర్తిస్తూ హరిజనులకు వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా ఇండ్ల స్థలాలు కేటాయింపు విషయంలో

శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి

విపరీతమైన సంగతి తెలిసినదే. అదే విధంగా హరిజనులకు, గిరిజనులకు సరైన వరవతి సౌకర్యాలు లేక అప్పుల బాధలో నలిగిపోతున్న సంగతి తెలిసినదే ఈసమస్యలపై కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం ఎంతో కాలంగావనిచేస్తూ వచ్చాయి.

1971 సెప్టెంబరు నెలలో నరోరాలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు నాయకుల సమావేశంలో 13 అంశాల ముమ్మర కార్యక్రమాన్ని తయారు చేశాయి. అందులో రెండు అంశాలు వ్యవసాయ కార్మికులకు సంబంధించినవి. హరిజనులకు, గిరిజనులకు, భూమిలేని పేదలకు ఇండ్లస్థలాలుయివ్వాలని, వీరికి వరవతి సౌకర్యాలు కలిగించుటకు తగిన సంస్థలను ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమాన్నంతా దేశ వ్యాపితంగా 1972 ఫిబ్రవరి 15 లోగా ముమ్మరంగా అమలు జరపాలని నిర్ణయించారు. అంతేగాక వ్యవసాయ కార్మికులను కాంగ్రెసే నాయకత్వాన సంఘాలలోకి సమీకరించాలని కూడా నిర్ణయించారు. వివిధ రాష్ట్రాలలో ఇండ్లస్థలాలను యివ్వటం వరవతి సౌకర్యాలను ఏర్పాటు చేయటం ఎంత వరకు అమలు జరుపబారనేదినమస్య, అయినప్పటికి ఇవట మనం అత్యవసరంగా గమనించవలసినది యీ సమస్యలపై వ్యవసాయ కార్మిక వర్గాన్ని కదలించటానికి గొప్ప అవకాశాలు ఏర్పడ్డాయని, వారు కదులుతున్నారన్నది.

మనం దొరను తీసుకొని వ్యవసాయ కార్మికులను ఐక్యపరచి రంగంలోకి దిగినప్పుడు, అవసరమైన పోరాట కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు, తప్పకుండా అనేక సందర్భాలలో విజయాన్ని సాధించగలం. ఈ సమస్యలపై కలవచ్చేవారి నందరి కాంగ్రెసువారితో సహా కలుపుకొని ముందుకుపోవటానికి అవకాశాలున్నాయి.

ఇండ్ల స్థలాలు, ఐదుకు భూములను సంపాదించి వెంటనే గ్రామాలలో అర్జీలు పెట్టమని పోత్సహించాలి. స్థానికంగా తగిన సహాయం జరుగునట్లు చూడాలి. అదేవిధంగా భూ సంస్కరణల విషయంలోను అనవసర భూముల విషయంలో సరైన సాక్ష్యాలు యివ్వాలని ప్రోత్సహించాలి. వ్యవసాయ కార్మికుల ఋణాలను రద్దు చేయాలని, వారికి వరవతి సౌకర్యాలు కలిగించాలని డిమాండు చేయాలి. పార్టీ మహాసభ కార్యక్రమంతో తోడించి ఉధృతంగా,మనం ప్రచారం, ఆందోళన సాగించాలి

వ్యవసాయ కార్మికవర్గం తీవ్రంగా ఆందోళనచెందుతున్నభూసంస్కరణలచట్టం అమలు,ఐదుకర్ల పంపకం, ఇండ్ల స్థలాలకేటాయింపు, రుణాలు రద్దుచేసి సరైన వరవతి సౌకర్యం కలగించటం మొదలగు సమస్యలను పరిష్కరించుటకు, ముఖ్యంగా భూసంస్కరణల అమలుకు పార్టి మహాసభ కార్యక్రమం రూపొందించే విషయాన్ని వ్యవసాయ కార్మికవర్గానికి వివరించాలి. ఇంటింట, మూలమూలల ప్రచారాన్ని సాగించాలి.

పార్టీ కాంగ్రెసు కాగానే ఎక్కడికక్కడ యీ కార్యక్రమాన్ని విస్తృతంగా, అమలు జరిపించుటకు కావలిసిన పరిస్థితులు ఏర్పడునట్లు చూడాలి. పార్టీ మహాసభ తదనంతరం కార్యకర్తలు ఎత్తుటి కర్తవ్య నిబంధి పై కార్యక్రమాన్ని అమలు జరిపించుటకు పనిచేయాలి

పార్టీ మహాసభ గౌరవార్థం 4 లక్షల సభ్యత్వాన్ని చేర్చండి.

భూసంస్కరణల అమలుకు

ఐదుకర్ల పంపకానికి

ఇండ్ల సలాల కేటాయింపుకు,

రుణ విముక్తికి-పోరాడండి.

ఫిబ్రవరి 2 న-'విజయవాడవదండి'

తీవ్ర ఆర్థిక సంక్షోభం

(1 వ పేజీ తరువాయి)

పెట్రోలియంపదుపులు, విద్యుత్శక్తిరవాణా వర్గీకరణలో అభివృద్ధి నిలిచిపోయింది.

స్థంభన, ద్రవ్యోల్బణ కారణంగా ఐదవ ప్రణాళిక పోడిలో లేకుండా పోయింది ధరలువిపరీతంగా పెరిగి,ప్రభుత్వ ఆదాయాలు పెద్దపెట్టున భర్చయిపోయాయి. భర్చయిపోయినందువల్ల ప్రణాళికలోని ప్రాజెక్టుల నిమిత్తం జరూరవ్వల్పంగా మాత్రమే డబ్బుమిగిలింది. వర్యవసానంగా 1975-76 వార్షిక ప్రణాళిక పెట్టుబడులను 1974-75 స్థాయికి మించి ఏమాత్రం పెంచవద్దని ప్రణాళిక సంఘంపైన ఒత్తిడి చెయ్యవలసినంత తీవ్ర స్థాయిలో ఆర్థిక సంక్షోభం ఏర్పడింది, వాస్తవంగా చెప్పాలంటే, ప్రణాళిక పెట్టుబడులో 30 శాతానికి పైబడి కోతపెట్టబడింది.

ద్రవ్యోల్బణ పరిస్థితులు ప్రణాళిక విధానపు మూలాన్నే దెబ్బతీసింది. ఐదవ ప్రణాళిక ముసాయిదా ఒక సంవత్సరం క్రిందటే తయారయినప్పటికీ పెరుగుతున్న ధరలు ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాలను తలక్రిందులు చేశాయి వలితం ప్రణాళిక ఇంకా తయారుకాలేదు.

ద్రవ్యోల్బణ పరిస్థితులవల కలిగిన మరొక తీవ్ర పరిస్థితి దేశంలో పారిశ్రామిక అశాంతి, నిరుద్యోగ తీవ్రతమరింత తీవ్రతరమవడం పారిశ్రామిక అశాంతి కారణంగా ఈ సంవత్సరం జూన్ వరకు కలిగిన పనిరోజుల నష్టం 26.15 లక్షల వరకు ఉన్నాయి.

గత సంవత్సరం ఇదే కాలానికి నష్టం 20.83 లక్షలు మాత్రమే ఈ సంవత్సరంలో జరిగిన పెద్ద సమ్మెలలో మే లో జరిగిన 20 రోజుల రైల్వే కార్మికుల సమ్మె ఒకటి

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో రిజిష్టరు కాబడిన నిరుద్యోగుల సంఖ్య పెప్పెండు నాటికి 86.39 లక్షలుంది.

అనివార్యమైన ద్రవ్యోల్బణ పరిస్థితి ప్రభుత్వ బడ్జెట్ పరిస్థితిని గందరగోళంలో పెట్టింది. మొదటప్రకటించిన రు. 211 కోట్ల బడ్జెటులోటు పెరిగి పోయింది, కారణంగా ప్రధాన బడ్జెట్ ప్రతిపాదించబడిన ఈ నెలలోనే తిరిగి రెండవ సైప్లిమెంటరీ ప్రవేశపెట్టవలసివచ్చింది. దీని మూలకంగా మొత్తం సంవత్సరంలో రు. 232 కోట్ల అదనపు వనరులు సమీకరించవలసివుంటాయి.

సరిగ్గా ఇదే పరిస్థితి రైల్వేలలో కూడా ఏర్పడింది. రెండువార్షిక రైల్వే బడ్జెట్ ప్రతిపాదించబడవలసి వచ్చింది రైల్వేటికెట్ల ధరలను రెండుసార్లు హెచ్చించారు.

వివిధ సమయాల్లో ప్రభుత్వంచే విధింపబడిన పరిస్థితులు ద్రవ్యోల్బణం అరికట్టబడలేనటువంటి వేగంతో పెరిగింది.

వీటిల్లో కొనుగోలుశక్తిని తగ్గించడం, నిర్బంధ డిపాజిట్ మొదలగునవి యివి రాకుండా రిజర్వుబ్యాంక్ రుణాలపై అధిక వడీలోపాటు కొన్ని అంశాలను విధించడం, వాణిజ్య బ్యాంకులకు రుణాల వనరులు తగ్గించడం, బ్యాంక్‌రేటు హెచ్చించు, వాణిజ్య లక్ష్యంగాని స్పెక్యులేషన్‌వలని వాటికి రుణాలపై ఆంక్షలు మొదలగునవి తీసుకుంది.

ఇదే సమయంలో స్మగ్లర్లు, గుప్తధనం వెలుపలికి దారి పై అక్రమ్ కదర్యకు ప్రారంభించింది. అంతరంగిక భద్రత చట్టంక్రింద స్మగ్లింగ్ తీసుకురాబడింది. 600 కి పైగా బడా స్మగ్లర్లను అరెస్టు చేసింది గుప్తధనం తలామడిదార్ల ఇళ్ళపైన, స్థావరాలపైన దాడి జరిపింది వలితంగా దేశంలోని కొన్ని ప్రాంతాలలో ధరలు కొంతమేరకు తగ్గాయి ఈ మధ్య ఈ చర్యలు తీసుకోవడం కొంచెం సన్నగిల్లడంతో తిరిగి చిన్నగా స్మగ్లింగ్ ప్రధాన కేంద్రాలలో ప్రారంభమైందని వార్తలు అందుకున్నాయి.

అధిక ధరలవల్ల వచ్చిన వినిమయ దాడులప్రతిఘటనకారణంగా అధికసంఖ్యలో కాపిడైనప్పటికీ కొన్ని వరిక్రమలు పేరుకుపోయిన బిల్లులను తగ్గించడానికి ధరలు తగ్గించవలసి వచ్చింది. ఉదాహరణగా జోళి వరిక్రమను పేర్కొనవచ్చును 'హుండ్యం' ఏర్పడవచ్చునని వరిక్రమ దారులు వెలిబుచ్చిన భయసందేహాలను ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

సాధారణ ధరల స్థాయిలో కన్పిస్తున్న తగ్గుముఖం వట్ల అధికారవర్గాలు హర్షాన్ని ప్రకటిస్తున్నాయి ఈ తగ్గుముఖం ఇలాగే కొనసాగుతుందని భ్రమలో వారున్నట్లులేరు. ఆర్థిక వ్యవస్థలోని అంతర్, బాహ్య ద్రవ్యోల్బణ పోకడలు ఇంకా అంగానే ఉంటాయని వారి అంచనా. అందువల్ల రుణాలపై ఆంక్షలు వంటి నిరోధక చర్యలను విలుపుచేయడానికి వ్యతిరేకత రూపు తున్నారు.

ఆర్థిక స్వాతంత్ర్యం కైకృషి

ప్రకాశం శతజయంత్యుత్సవ సభలో మాజీ రాష్ట్రపతి శ్రీ గిరి విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 29.

రాజకీయస్వాతంత్ర్యం సాధించినదేశప్రజా సమీకం, నాయకులు ఆర్థిక స్వాతంత్ర్య సముపార్జనకై కృషి చేయాలని మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా నారాయణపురం గ్రామంలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి కళాయత్యుత్సవాలలో పాల్గొంటూ యీ విజ్ఞప్తి చేశారు. గాంధేజీ కలలుగన్న ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సంపాదించాలంటే ప్రజా సమీకం త్యాగాలుచేయవలసివుంటుందన్నారు

"మహిళలు గర్భవతులుగావున్న సమయంలో ఆరోగ్యంగా వుండేయట్లు వైద్య సహాయం పిల్లలకు సమతుల్యతలేనిఆహారం వయోవృద్ధులకు పింఛను ప్రభుత్వంకల్పించగల్గిన స్థాయికి చేరుకొనటమే ఆర్థిక స్వాతంత్ర్యం ఆ స్వాతంత్ర్యాన్ని సాధించలేని ప్రభుత్వాలను అధికారంనుండి దించివేయండి" అని ఆయన అన్నారు.

"తిండి, గృహం,వస్త్రాలు లేక ప్రజలు తుచ్చిపోతున్నారు. ఓట్లుకోసమే గాంధీజి పేరును వినియోగించుకుంటూ అయన విధానాలను మరచి పోయారు నోటిలిజం పంగత అటుంచి బిలు శైదీలను కల్గించే కనీస సౌకర్యాలైన ప్రజలకు కల్గించే బాధ్యత యీ ఎమ్మెల్యేలపైన వున్నది" అని ఆయన అన్నారు.

దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అభివృద్ధి ఫలితాలు పేదలకు అందటంలేదని అన్నారు.

రాష్ట్రమంతటా నాలుగువేల గ్రామాల్లో యువ కమ్యూనిస్టు దళాల ప్రచారానికి నిర్ణయం

రూపన్న ద్వారా రు. 50 వేల నిధి సేకరణకు, ఫిబ్రవరి 2 న ప్రజా ప్రదర్శనలో 50 వేల యువజన సమీకరణకు గుంటూరు సమావేశంలో కార్యక్రమం

గుంటూరు, డిసెంబరు 28

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ సందర్భంగా రాష్ట్రంలో 25 లక్షల ప్రజానీకానికి సందేశం, 4 వేల గ్రామాలలో, ఎర్రజెండా జైత్రయాత్ర దళాలతో పాటు, 200 ప్రచార దళాలద్వారా ప్రచారం, రూపన్న అమ్మకంద్వారా 50 వేల రూపాయలనిధి. అక్షరరోజా ప్రచారనకు 50 వేల మంది యువజన విద్యార్థుల సమీకరణ, 100 వైజ్ఞానిక దళాలను సమీకరించాలని గుంటూరులో జరిగిన రాష్ట్ర యువజన విద్యార్థి ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ యువజన విద్యార్థి సమాఖ్యల ముఖ్య కార్యకర్తలసమావేశం ఈనెల 27 న గుంటూరులో మల్లయ్యలింగం భవన్‌లో జరిగింది.

సమావేశానికి ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రాం నరసింహారావు, రాష్ట్ర యువ మహిళాభాగం ఉపాధ్యక్షులు సమూల విమైథావతి అధ్యక్ష వర్గంగా ఎన్నికైనారు.

సమావేశ ప్రారంభములో అఖిల భారత యువజన నాయకులు శ్రీ సుధాకరరెడ్డి మాట్లాడుతూ,అఖిలభారత యువజన విద్యార్థి సమాఖ్యల నాయకత్వాన దేశంలోని ప్రధాన కేంద్రాలైన కాళ్ళకు, కన్యాకుమారి, కొచ్చిన్, అలియన్‌వాలాబాగ్, మణిపూర్‌లనుండి ఎర్రజెండా జైత్రయాత్రాదళాలు బయలుదేరి భారత కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన సమరశీల పోరాట కార్యక్రమాలను వివరిస్తూ, జనవరి మూడవ వారంలో ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టనున్నాయని, నూఱుఎకరాల రోజులు ప్రయాణంచేసి అక్షలాది ప్రజలకు ఎర్రజెండా సందేశాన్ని తెలియజేస్తూ వస్తున్న ఎర్రజెండాలకు అపూర్వమైన స్వాగతం ఇవ్వాలని పథకాలు, సమావేశాలు నిర్వహించి అక్షలాది ప్రజానీకానికి పార్టి సందేశాన్ని వివరించాలని, వేలాది యువజన విద్యార్థి కార్యకర్తలు ఉత్సాహంతో ఎర్రజెండా జైత్రయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నప్పుడే విజయవంతం మవుతాయని అన్నారు.

ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రకాశరెడ్డి ప్రసంగిస్తూ, ఆంధ్రదేశంలో అడుగు పెట్టనున్న ఎర్రజెండాజైత్రయాత్రలకు స్వాగతం ఇవ్వడానికి పల్లెల్లో, పట్టణాల్లోవున్న వేలాది యువకులను, విద్యార్థులను సమీకరించాలని, తెలుగు దేశమొత్తంలో కోపం, భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో అసువులు బాసిన అమరవీరులు ఆంధ్రదేశంలో నాలుగువేల మందికిపైగా వున్నారని, వారి సమాధులు లేదా వారి స్వస్థలమైన గ్రామాలమండి అయా వీరులవేరిట ఎర్రజెండా ప్రచార యాత్రాదళాలు బయలుదేరి పార్టి నిర్వహించిన, నిర్వహించనున్న పోరాట కార్యక్రమాలను వివరిస్తూ ఫిబ్రవరి 2 న విజయవాడ చేరుకోవాలని, జైత్ర యాత్రా దళాలు, ప్రచారదళాలు, విజయవంతంగా కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని అన్నారు.

జిల్లాలనుండి వచ్చిన యువజన, విద్యార్థి నాయకులు తమ తమ జిల్లాలలో ఎర్రజెండా జైత్రయాత్రల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాన్ని వివరించారు.

రాష్ట్రం మొత్తంగా యీ క్రిందివిధంగా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.

తెలంగాణా రైతాంగ సాయుధపోరాటానికి శతాబ్దోత్సవం పురస్కరించుకుని తమ త్యాగభరిత పోరాటానికి నాందీగీతం పలికిన అమరవీరుడు దొడ్డి కొమరయ్య నివాసమైన కడివెండి గ్రామంనుండి జ్యోతిని విజయవాడకు తీసుకురావడం.

రాష్ట్రంలో పీడిత ప్రజల విముక్తికోసం ప్రాణ త్యాగం చేసిన మృతవీరుల స్థూపాలనుండి ఎర్రజెండా ప్రచార దళాలు బయలుదేరి ఫిబ్రవరి 2 న మహాప్రదర్శనలో పాల్గొనడం.

4 వేలకు పైగా గ్రామాలలో 200 దళాలుగా బయలుదేరి ప్రచారం చేయడం.

అన్ని జిల్లాలలో ఒక వేయి జనహింగ సభలు నిర్వహించడం

వేయిమంది యువ మహిళా వలంటీర్లు వేలమంది దాలసంఘం వలంటీర్లను సమీకరించడం.

రూపన్నద్వారా 50 వేల రూపాయల నిధిని సేకరించడం, 5 వేల రూపాయలు పార్టి సాహిత్యాన్ని అమ్మడం

జైత్ర యాత్రద్వారా, ప్రచార దళాల ద్వారా రాష్ట్రంలో 25 లక్షల ప్రజానీకానికి పార్టిపోరాట కార్యక్రమాన్ని వివరించడం

ఫిబ్రవరి 2 న చేపట్ట జరిగే ప్రదర్శనలో 50 వేలమంది యువజన, విద్యార్థులను సమీకరించడం

జైత్ర యాత్రా దళాలు

జలియన్‌వాలాబాగ్‌నుండి బయలుదేరి మన రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన మెదక్ జిల్లా జహీరాబాద్‌లో ప్రవేశించే ఎర్రజెండా ప్రజానీకి రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. ప్రభాకర్, హైదరాబాద్ యువజన విద్యార్థి నాయకులు శ్రీ రామకృష్ణ, రాంరెడ్డి నాయకత్వం వహిస్తారు

కొచ్చిన్‌లో ప్రారంభమయ్యే యువ మహిళా దళానికి ప్రదేశ్ యువ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి బి. విజయలక్ష్మి నాయకత్వం వహిస్తారు ఆ జిల్లా ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆలూరులో ప్రవేశించగానే రాష్ట్ర యువ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు సి. హైమావతి, డి. ప్రేమావతి నాయకత్వం వహిస్తారు.

కన్యాకుమారి నుండి ప్రారంభమయ్యే ఎర్రజెండా దళం నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేటలో ప్రవేశించే దళానికి రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రాం నరసింహారావు. ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి నాయకత్వం వహిస్తారు

ఢిల్లీ, (మణిపూర్)లనుండి ప్రారంభమై శ్రీకాకుళం. ఇచ్చాపురంమీదుగా ప్రవేశించే దళానికి రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ నాయకత్వం వహిస్తారు.

కాశ్మీర్‌లో ప్రారంభమై అదిలాబాద్‌లో ప్రవేశించే ఎర్రజెండా దళానికి ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి నాయకత్వం వహిస్తారు

దేశం నలుమూలలనుండి ఆంధ్రదేశంలో ప్రవేశించే ఎర్రజెండా జైత్రయాత్రా దళాలు పర్యటించే బస్సులు యువజన నాయకులు రాయలు శివయ్య, కె. నరసింహారావు, సి. కె. ఆంధ్రప్రసాద్, సుందరరెడ్డి, జి. ప్రకాశరెడ్డి ఆ యా జిల్లాలు పర్యటనలో పాల్గొంటాయి

ప్రదేశ్ యువజన విద్యార్థి నాయకులు శ్రీయుతులు ఎ. పుల్లారెడ్డి, కె. నారాయణ, బి. స్టాలిన్‌బాబు మాట్లాడుతూ. కార్యక్షేత్రంలో, క్రమశిక్షణలో ఎర్రజెండా జైత్రయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని జిల్లాల యూనిట్లు కలసికట్టుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు,

సమావేశం ముగింపు సమయంలో యూ సుబ్బారావు మరణించిన రజనీకాంతిదేవ్, రాజు సుబ్బారావు ఆనంకుమార్ భట్టాచార్య, అమ్మంజిల్లా యువజన నాయకులు రాపోలు బుచ్చిరామయ్య మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ రెండునిముషాలు మౌనంపాటించారు.

బూర్గుంపహాడ్, మధిరతాలూకాల్లో రు. 36,216 లు వాగ్దానాలు

ఒక్క రాయన్నపేట గ్రామంలో రు. 10 వేల విరాళాలు

ఖమ్మం, డిసెంబరు 29

ఖమ్మంజిల్లా బూర్గుంపహాడ్, మధిర తాలూకాలలోని వివిధ గ్రామాలలో భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ సందర్భంగా మొత్తం రు. 36216 ల మేరకు విరాళాలు యిచ్చేందుకు వాగ్దానాలువచ్చాయి.

మధిర తాలూకాలోని ఒక్కరాయన్నపేట లోనే రు. 10వేలమేరకు, మదుపల్లిలో 4 వేల మేరకు అల్లినగరంలో రు.1000 లు. మధిర పట్టణానికి చెందిన శ్రీ పూట్ల మాధవరావు రు. 1116 లు విరాళాలు ప్రకటించారు.

బూర్గుంపహాడ్ తాలూకాలోని 15 గ్రామాలలో మొత్తం రు 20 వేల విరికి వాగ్దానాలు వచ్చాయి, ఇంకా ఎమ్మెల్యే కార్యక్రమం కొనసాగుతున్నది.

జనవరి 6 వ తేదీనాడు యీ తాలూకాలో వసూలు చేసిన విరిని దారుకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వీరయ్య, శ్రీ కేసరి రెడ్డికి పల్లెపడుగు గ్రామంలో సమర్పించాలని సంకల్పించారు ఈ తాలూకాలో లోగా విజ్ఞప్తిచేసుకున్న అక్షరాలమించి వసూలు చేయాలని కార్యకర్తలు ఉత్సాహంగా కదిలి పనిచేస్తున్నారు

క్రూసిబుల్ వర్కర్స్ యూనియన్‌చే ఒకరోజు వేతనం

రామచంద్రి, డిసెంబరు 28

రామచంద్రి అల్యూమినియం కో ఆపరేటివ్ సొసైటీ అవరణలో ప్రావిడెంట్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం సంఘ అధ్యక్షులు శ్రీ సుబ్బరాయుడు అధ్యక్షతన ఈనెల 27 న జరిగింది

సమావేశానికి జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ముక్కెళ్లాడి సూర్యనారాయణ, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వాసపల్లి వీరాస్వామి, గుర్రాల కొండయ్య, హాజరైనారు

శ్రీ వాసవరి వీరాస్వామి విజయవాడలో జరుగనున్న 10 వ పార్టి మహాసభ రాజకీయ ప్రాముఖ్యతను, కార్మికుల కర్తవ్యం పైన వివరించారు.

అనంతరం కార్మికులు తమ సంఘం తరపున "ఒకరోజు వేతనం" జనవరి 1 వ తేదీలోగా పార్టికి యిచ్చుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

పట్టణ పార్టి క్రూసిబుల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షునికి అభినందనలు తెలియజేసింది

సైకిళ్ళపై ప్రచారం

ధారక కమ్యూనిస్టుపార్టి 10 వ మహాసభ సందర్భంగా కామారు కమ్యూని

వామపక్ష ప్రజాతంత్ర పక్షాలతో అవగాహనకై ఉమ్మడి కార్యక్రమం

తమిళనాడు కమ్యూనిస్టు సమితి 10 మహాసభ చేరూపకల్పన

మద్రాసు, డిసెంబరు 28

డి. యం. కె ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించటానికి వామపక్ష ప్రజాతంత్ర పార్టీల మధ్య ఎన్నికల అవగాహనకు ప్రాతిపదికను తయారుచేసే రాజకీయ కార్యక్రమాన్ని ఇక్కడి జరుగుతున్న తమిళనాడు కమ్యూనిస్టు సమితి మహాసభ ఆమోదించింది.

రాష్ట్ర మంత్రివర్గ అవినీతి తర్కాల గురించి కమ్యూనిస్టుపార్టీ నమర్పించిన మెమొరాండం ప్రాతిపదికపై కేంద్ర ప్రభుత్వాన్ని జరిపించాలని, పోలీసులు, ఇతర అధికారులు నిర్బంధించినా, పక్షపాత రహితంగానూ పనులను నిర్వర్తించేందుకు ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజల్లో చైతన్యాన్ని రూపొందించాలని మహాసభ డిమాండ్ చేసింది

మహాసభలో నేడు జరిగిన తర్జన భర్జనల్లో కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కళ్యాణ సుందరం పత్రికల వారికి వివరించారు.

డి. యం. కె మంత్రివర్గం అవినీతి తర్కాలపై విచారణ జరిపించాలన్న డిమాండ్ తమ పార్టీ ఎన్నికల వినాదాలలో ఒకటని అయినప్పటికీ

అన్ని అత్యవసర వస్తువుల బహిరంగ మార్కెట్ స్వాధీనం, చక్కెర పరిశ్రమ, తోలు, షెల్ట్ఫయర్ మిల్లులను జాతీయం చేయాలని, బూపరిమితిపట్టాలలో దేవాదాయ, మతాలకు సంబంధించినమినహాయింపులూ రద్దు చేయాలని మహాసభ ఆమోదించిన రాజకీయ కార్యక్రమంలో డిమాండ్ చేయటం జరిగిందని ఆయన చెప్పారు

ఈ కార్యక్రమంలోని డిమాండ్ల సాధనకు మార్క్సిస్టుపార్టీ తోసహా అన్నితామపక్ష ప్రజాతంత్రపార్టీలతో సమైక్య ఆందోళనను నిర్వహించేందుకు కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో తీవ్రంగా వున్న కరువు పరిస్థితిని అధిగమించేందుకు తగిన విధి విధానాలు అందజేయవలసిందిగా ఆయన కేంద్రాన్నికోరారు. పరిస్థితిని అందనా వేసేందుకు కేంద్ర బృందాన్ని సంవరల పిందిగా ఆయన కోరారు.

కరువు పరిస్థితిపై మంత్రివర్గం చర్చ

తమిళనాడులో ఎర్పడిన కరువు పరిస్థితిని నేడిక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పరిశీలించింది.

కరువుకు గురైన జిల్లాలలో వ్యవసాయం కన్నిన రెవిన్యూడివిజన్లు పట్టణ నివేదికలను మంత్రివర్గం పరిశీలించిందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పత్రికల వారికి చెప్పారు.

భారత్, తూర్పు జర్మనీ మైత్రిసంఘం

విజయవాడ, డిసెంబరు 28

భారత్, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ మైత్రి, సహకారాలు మరింతగా పెంపొందటానికి కృషి జేయాలని భారత్, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ మైత్రి సంఘం వార్షిక సమావేశంలో ప్రసంగించిన వక్తలు విజ్ఞప్తి చేశారు

రెండు సంవత్సరాల తర్వాత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన యీ సమావేశాలకు వందమంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్, భారత్ జర్మన్ ప్రజాతంత్ర మైత్రి సంఘం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు

భారత్, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ మైత్రి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు సంఘం కార్యకలాపాలు మైత్రి పెంపొందించిన కృషిని వివరించారు. మైత్రి సంఘం కార్యకలాపాలు, ఉభయదేశాల మధ్యకుదిరిన ఒప్పందం పరిష్కరణను వివరించాలన్నారు. భారత దేశ ఆర్థిక పరిస్థితి పై పెట్టుబడిదారీ దేశాల ద్రవ్యోల్బణ ప్రభావం పడకుండా చూడాలని, యిందుకు రోషిస్తుదేశాలతో అర్థిక సంబంధాలను పెంచుకోవాలని కోరారు.

శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ అనతికాలంలోనే సంతోషకరమైన పురోగతిని సాధించిందన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాట సందర్భంగా ఏ విధమైన కోరికలు లేకుండా ఎర్పడినప్పుడు ప్రజాతంత్ర రిపబ్లిక్ మనకు ఊరిస్తున్న మహోదాత్తమైన ఎన్నటికీ మరవలేదన్నారు. ఇరు దేశాల మధ్య, రోషిస్తు దేశాల భారత దేశం మధ్య సంబంధాలు పటిష్టపరంగా కొనాలని, మైత్రి సంఘాలు యిందుకు కృషి చేయాలని కోరారు.

మైత్రి సంఘం గుంటూరు శాఖ కార్యదర్శి కుమారి ప్రభావతి సందేశమిస్తూ గుంటూరు, విజయవాడ స్నేహ సంఘాలు మరింతగా సమిష్టి కృషి చేయాలన్నారు ప్రదేశ్ శాంతి సంఘపు భావ సంఘం కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్య శ్రీ తుమ్మల వెంకట్రామయ్య వేదిక నలంకరించారు

మైత్రి సంఘం నూతనశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ వివేదిక సమర్పిస్తూ భవిష్యత్లో సంఘం మరింత కృషి చేయగలదన్నారు.

ఈనెల 26 నాడు సమావేశం నూతన అసోసియేషన్ సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకొన్నది. పాట్రన్‌గా శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా శ్రీ తుమ్మల వెంకట్రామయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీ పి. పుల్లయ్య, కార్యదర్శులుగా శ్రీ కె. రామకృష్ణ, శ్రీ పి. వి. రాజాలు, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీ పి. వి. రాజా వందన సమర్పణ చేశారు. (వి. వి.)

పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం

శ్రీ సమరగుహ లేఖలో వెల్లడి

కోకపోడ్, డిసెంబరు 28

వచ్చే సంవత్సరారంభంలో పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం కలదని లోక్‌సభలో సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ సమర్‌గుహ వెడిక్కడ చెప్పారు. అయితే ఎన్నికల విధానాలలో ప్రాథమిక సంస్కరణలు తీసుకరావలసిందిగా సిద్ధి యత్నిస్తున ప్రచారం చెయ్యాలని ఆయన తమ పార్టీకి విజ్ఞప్తిచేశారు

సమర్‌గుహ తమ లేఖలో అనుమతిలో చికిత్స పొందుతున్నదృష్ట్యా, ఇక్కడ జరుగుతున్న తమ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి రాలేకపోయినందున, ఆయన "కేంద్రంలో కాంగ్రెసువార్టిని అధికారం నుంచి తొలగించేందుకు అవసరమైన వ్యూహాన్ని" రూపొందించవలసిందిగా ఆయన కార్యవర్గాన్ని కోరుతూ లేఖరాశారు,

ముసాయిదా రాజకీయ తీర్మానంపై కార్యవర్గం జరిపిన చర్చలపై ఎత్రికల వారికి వివరిస్తూ, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్, కార్యవర్గం సమర్‌గుహ రాసిన లేఖను జాగ్రత్తగా విందని తెలిపారు.

ఖమ్మం సమితి అధ్యక్షుని దుశ్చర్య

కొదుమూరు పాఠశాలపాత్రుశేశ్వరంకు జనవరి 20 వ తేదీగా వాయిదా

ఖమ్మం, డిసెంబరు 28

అమ్మం సంవత్సరాల పరిపాలనలో పేదలకు పంచిన భూమిని తిరిగి లాక్కొనేందుకు ఖమ్మం సమితి అధ్యక్షుడు శ్రీ రాయల వీరయ్య (మార్క్సిస్టుపార్టీ) తమ స్వగ్రామమైన కొదుమూరు గ్రామ పాఠశాలకు చెందిన కలప, వగైరా సామానులు తన అమాయాయులతో కలిసి తీసుకుపోయి ఇంట్లో వేసుకున్న సంగతి తెలియవచ్చింది.

ఇటీవల గ్రామంలో మార్క్సిస్టుపార్టీ గూండాలు ఎన్నో దురంతాలకు పాల్పడిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ప్రశాంతంగా వుండూ వారి తర్కలను పోలీసులు తెలుపుతూ వచ్చారు.

గ్రామంలో ప్రజలు అసహ్యించుకొనగా కొంతకాలంగా అమ్మంలో మకాంపెట్టిన వీరయ్య తిరిగి యీ సంవత్సరం పోలీసుల సహాయంతో గ్రామంలోచేరి సంగనాచి కబుర్లతో ప్రజలను మళ్ళీపెట్టి గ్రామంలో తిరిగి అవినీతికి, అమాయకత్వాలకు పాల్పడుతూన్నాడు

ఈనెల 25 వ తేదీన గూండా గ్యాంగును వెంటపెట్టుకొని ఎవరూలేని రాత్రి సమయంలో గ్రామంలోని పాఠశాల తలుపులు, కిటికీతలుపులుమీసమానామనుండి పైనుకు పోయారు ఈవిషయం తెలియగానే గ్రామ సర్పంచ్ శ్రీ గజాల వెంకయ్య పోలీసులకు తెలిపారు వీరయ్య తిరిగి తెల్లవారి లంచ ముతాలో వెళ్ళి పాఠశాలలో మిగిలిన సామాన్లు కూడా ఎత్తుకు పోవాలని ప్రయత్నించగా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నిరోధించారు

పాఠశాల అస్తిని వీరయ్య ఎత్తుకు పోవటం అన్యాయమని, విచారించి తగిన తర్య తీసుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీ గజాల వెంకయ్య అమ్మం డి.ఎస్.పికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్య తీసుకుంటామని డి.ఎస్.పి. చెప్పారు. (వి.వి.)

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అభినందనలు

గుంటూరు, డిసెంబరు 28

తమ విద్యా సమస్యల పరిష్కృతికి గత 10 రోజుల నుంచి పోరు చేస్తున్న రెండవ సంవత్సరం డి. యస్. సి విద్యార్థులను ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అభినందించింది

ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తలు ఈ నెల 26, 27 తేదీల్లో గుంటూరులో సమావేశ మయ్యారు.

సభ్యత్వ కార్యక్రమం, తదితర కార్యక్రమాల మూలంగా గతంలో నిర్ణయించిన ప్రకారం ఫిబ్రవరి 23, 24 తేదీలలో జరగనున్న రాష్ట్ర మహాసభను వాయిదా వేయాలని విద్యా సంవత్సరం ప్రారంభంలో జరపవలసిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించనని యూనివర్సిటీ అధికార్లు హామీనిచ్చారని సమావేశం నిర్ణయించింది.

దర్శులుగా శ్రీ కె. రామకృష్ణ, శ్రీ పి. వి. రాజాలు, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీ పి. వి. రాజా వందన సమర్పణ చేశారు. (వి. వి.)

వేతనసంభన చట్టం ఉపసంహరించాలి

కరీంనగరంజిల్లా సదస్సు డిమాండ్

కరీంనగరం, డిసెంబరు 29

వేతన స్తంభన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కరీంనగరం జిల్లా వేతన స్తరతర వ్యతిరేక సదస్సు తీర్మానించింది.

కరీంనగరం పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఈనెల 22 న జరిగిన సదస్సులో ఉపన్యసించిన కార్మికుల సంఘాల ప్రతినిధులు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి హాజరయ్యారు.

జిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మీనారాయణ, ఎల్. ఎం. టి. ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ మురళీధర్‌రావు, ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ ఖలీల్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

సదస్సులో జిల్లా కార్మిక సంఘాల నాయకులు శ్రీ వెంకటరామారావు, జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీ కె. మల్లారెడ్డి జిల్లా మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ దయానంద్, శ్రీ సత్యనారాయణ, జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ బి. సిద్ధిరాం, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విరోధిస్తూ ప్రసంగించారు అనంతరం జిల్లా వివిధ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించిన పై తీర్మానాన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

జనవరి 5 వ తేదీన హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో వార్డ్లో వేయడుకు, ముఖ్యమంత్రికి సమర్పించనున్న విజ్ఞప్తిపత్రంపై సంతకాలు సేకరించేందుకు కార్యక్రమం తీసుకున్నారు.

జూనియర్ బాల్ బాడ్మింటన్ పోటీలు

విజయవాడ, డిసెంబర్ 29

రాష్ట్రస్థాయిలో జూనియర్ బాల్‌బాడ్మింటన్ పోటీలు యస్. డబ్లు. యం. కబ్ ఆధ్వర్యాన ధవళేశ్వరంలో డిసెంబరు 7, 8, 9 తేదీలలో జరుగుతాయి.

పోటీలలో బాల్గొన దలచినవారు తమ సంస్థలకు క్లబ్ సహాయ కార్యదర్శి, ధవళేశ్వరం జనవరి 20 వ తేదీలోగా పంపించాలి

ఖమ్మం సమితి అధ్యక్షుని దుశ్చర్య

కొదుమూరు పాఠశాలపాత్రుశేశ్వరంకు జనవరి 20 వ తేదీగా వాయిదా

ఖమ్మం, డిసెంబరు 29

అమ్మం సంవత్సరాల పరిపాలనలో పేదలకు పంచిన భూమిని తిరిగి లాక్కొనేందుకు ఖమ్మం సమితి అధ్యక్షుడు శ్రీ రాయల వీరయ్య (మార్క్సిస్టుపార్టీ) తమ స్వగ్రామమైన కొదుమూరు గ్రామ పాఠశాలకు చెందిన కలప, వగైరా సామానులు తన అమాయాయులతో కలిసి తీసుకుపోయి ఇంట్లో వేసుకున్న సంగతి తెలియవచ్చింది.

ఇటీవల గ్రామంలో మార్క్సిస్టుపార్టీ గూండాలు ఎన్నో దురంతాలకు పాల్పడిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ప్రశాంతంగా వుండూ వారి తర్కలను పోలీసులకు తెలుపుతూ వచ్చారు.

గ్రామంలో ప్రజలు అసహ్యించుకొనగా కొంతకాలంగా అమ్మంలో మకాంపెట్టిన వీరయ్య తిరిగి యీ సంవత్సరం పోలీసుల సహాయంతో గ్రామంలోచేరి సంగనాచి కబుర్లతో ప్రజలను మళ్ళీపెట్టి గ్రామంలో తిరిగి అవినీతికి, అమాయకత్వాలకు పాల్పడుతూన్నాడు

ఈనెల 25 వ తేదీన గూండా గ్యాంగును వెంటపెట్టుకొని ఎవరూలేని రాత్రి సమయంలో గ్రామంలోని పాఠశాల తలుపులు, కిటికీతలుపులుమీసమానామనుండి పైనుకు పోయారు ఈవిషయం తెలియగానే గ్రామ సర్పంచ్ శ్రీ గజాల వెంకయ్య పోలీసులకు తెలిపారు వీరయ్య తిరిగి తెల్లవారిన ఝాములోనే వెళ్ళి పాఠశాలలో మిగిలిన సామాన్లు కూడా ఎత్తుకు పోవాలని ప్రయత్నించగా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నిరోధించారు

పాఠశాల అస్తిని వీరయ్య ఎత్తుకు పోవటం అన్యాయమని, విచారించి తగిన తర్య తీసుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీ గజాల వెంకయ్య అమ్మం డి.ఎస్.పికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్య తీసుకుంటామని డి.ఎస్.పి. చెప్పారు. (వి.వి.)

కడపలో ఆర్.టి.సి. కార్మికుల ప్రదర్శన

కడప, డిసెంబరు 29

ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. వెంట్రల్ యూనియన్ ఆధ్వర్యాన కడపలో సోమవారం ఈనెల 28 వ తేదీన కడపడిపో కార్మికులు, డిపోముందు, తమ కార్మికుల డిమాండు చేస్తున్నారు.

కాంగ్రెస్ ముసుగులో అరాచక వాదుల అమాయిత్యాలు

రఘునాథపాలెంలో కూలి, రైతుల ఐక్యత

చూడలేని భూస్వాముల కుట్రలు

ఖమ్మం, డిసెంబరు 29

ఖమ్మం తాలూకా రఘునాథపాలెం గ్రామంలో నక్సలైట్ పేరుతో తలూపుతూ కొంతమంది అరాచక వాదులను కాంగ్రెసులో కలుపుకొని స్థానిక భూస్వాములు బావా రామయ్య, మానికొండ బాబు రావు (బాంబ్రీలు) గ్రామంలో గావిస్తున్న అరాచక కార్యాలను నిరోధించి ప్రజలకు రక్షణ కలిగించాలిందిగా కోరుతూ యిటీవల వరంగల్ తెలంగాణ జిల్లా ఖమ్మం జిల్లా పర్యటన కొచ్చినసందర్భంగా ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వాడుపల్లి పుల్లయ్య ఒక మెమొరాండం యిచ్చారు.

మెమొరాండంలో యిలా వుంది:

ఖమ్మం తాలూకా రఘునాథ పాలెంలో రైతులు, కూలీలంతా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఐక్యంగా వుంటున్నారు కొందరు అరాచకవాదులు నక్సలైట్ పార్టీతో సంబంధాలు పెట్టుకొని గ్రామంలో అరాచకాలు సృష్టించాలని ప్రయత్నించారు. ప్రజలు వారిని సాగనివ్వక పోవటంతో, కూలీలు, రైతులు ఐక్యతగా కంటగింపుగావున్న గ్రామంలోని కాంగ్రెసు వాదులు కలతపడే అవుతున్న భూస్వాములు బావా రామయ్య అతని అబుడు మానికొండ మాధవరావు యీ అరాచక గ్యాంగును కాంగ్రెసులో చేర్చుకొని గ్రామంలో తగాదాలు సృష్టించడం, దాడులు చేయించడం జరుగుతున్నది.

నక్సలైట్ పేరుతో వున్న యీ గ్యాంగు గత వంత్సరం చేతిబాంబులు తెచ్చి ఎవి కొండ నన్నయ్య ఇంటిలో దాచివుంచగా అవి పేలిపోయి దెబ్బలు తగలడం పోలీసులు కేసు పెట్టడం కూడా జరిగింది.

గ్రామ ప్రజలందరినీ ఐక్యపర్చి ప్రజలకు నాయకత్వం వహించిన గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వుడ్డనేని కోటయ్యను హత్య చేయాలనికూడా తలపెట్టారు. ఈ విషయం పోలీసు అధికార్లకు కూడా తెలుపబడింది

కాంగ్రెసులో ప్రవేశించిన యీ అరాచక వాదులు మరికొందరిని ప్రోగుచేసుకొని గ్రామంలో శ్రీ మందా అప్పయ్య, శ్రీ బాణోతు వసరాం, శ్రీ పెపర ముత్తయ్య శ్రీ బాణోతు ఇస్రూ, శ్రీ ఉల్లా దిన అప్పయ్య, శ్రీ బండారు కోటయ్య, శ్రీ బాణోతు లచ్చయ్య, శ్రీ గజాల లచ్చయ్య (హరిజన) కాలు విరిగి పోయింది. శ్రీ బాణోతు వసరాం కాలు విరిగింది.

గ్రామంలో నక్సలైట్ పేరుతో తలూపుతూ కాంగ్రెస్ ముసుగు వేసుకున్న అరాచకవాదులు జరిపిన యీ ఘాతుక దర్యలపైన స్థానిక పోలీసులు ఎలాంటి దర్యతీసుకోలేదు. పైగా దెబ్బలు తిన్న వారిపైనే పోలీసులు 151 సెక్షన్ క్రింద కేసు పెట్టి అరెస్టుచేసి వరంగల్ జైలుకు పంపారు. (తరువాత వారిని ఖమ్మం ఆర్.డి.వో. కేసుకొట్టివేసి విడుదలచేశారు).

గ్రామంలో నక్సలైట్ పేరుతోవుంటూ కాంగ్రెసులో కలిసినవారిలో కొంతమంది పేర్లనుకూడా దాఖలే ఉదహరించారు. వారిలో చిన ఉప్పెర వెంకట్రామయ్య, దాబోతు రామకోటి, బాణోతుమంగ్యా, దరి కొండనన్నయ్య, కొండేటి వెంకటేశ్వర్లు మొదలైన 12మంది వున్నారు

ఇదే సందర్భంలో కొనసత్యులు శ్రీ మహమ్మద్ రజబ్‌అలీకూడా డి ఐ జి.ని కలిసి యీ గ్రామంలో నక్సలైట్ పేరుతో తలూపుతూ వున్న వారందరినీ కాంగ్రెసులో కలుపుకొని సాగిస్తున్న దుర్మార్గ తర్యలను వివరించారు.

దాన్ని వెంటనే డి ఐ జి శ్రీ పున్నయ్య ఆ గ్రామం విచారించడానికి వెళ్ళగానే అనేకమంది ప్రజలు గ్రామంలో పై గ్యాంగు జరుపుతున్న అరాచక తర్యలను చెప్పుకున్నారు.

బలమైనశక్తిగా తమ్యూనిస్టుపార్టీ; భూస్వాములకు తంటలింపు

ఖమ్మం వందల యకరాల భూమి కలిగిన పెద్ద భూస్వాము బావా రామయ్య ఇంతకిలో పాటుగా రెండవతరగతి భూస్వాములుకూడా వున్నారు. భూస్వాములను పెట్టుకోకుండగావున్న రఘునాథపాలెం గ్రామానికికొంతకాలంపాటు ఎర్రజెండాను పొర్చనీయలేదు. ప్రజలకు ఆ గ్రామం వెళ్ళిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలకు మంచినీళ్ళుకూడా పుట్టనీయలేదు అయినప్పటికీ ఆ గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ అవతరించడం, భూస్వాములు భూములను పేద ప్రజలకు పంచడం జరగడంతో కొద్ది కాలానికే ఆ గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ బలమైన ప్రజాశక్తిగా రూపొందడంతో భూస్వాములకు కంటగింపయింది

ఇలాంటి అరాచకవాదులను తమలో కలుపుకొని వారికి కాంగ్రెస్ ముసుగు వేశారు

గ్రామంలో దక్కిపోయిన కాంగ్రెసు తిరిగి బతికించేవి ప్రయత్నాలు యిటీవల జిల్లా కాంగ్రెస్ నాయకులంతా ఆ గ్రామంవెళ్ళి "తమ్యూనిస్టులను తుడిచేస్తా"మని ప్రగల్భాలు పలికారు. ఇంతే చేసిన వచ్చటికి ప్రజలెవ్వరూ వారివైపు రాకపోయేసరికి గ్రామంలో అమాయక ప్రజలపై లేనిపోని కేసులు పెట్టడం పోలీసు కేసులను పెరిపించడం వీటికి మారుగా కాంగ్రెసు నాయకులు పోలీసులను బెదరించి తన్నుకు కేసులు జరాయించవని ఆర్డర్లు జారీ చేయడం జరుగుతున్నది

ఇంతేకాక శ్రీ బావా రామయ్య అప్పారీ కాంట్రాక్టు లీసుకుని ప్రభుత్వానికి దాకివున్న 22 వేల రూపాయలు ఎగనాం పెట్టేందుకు కూడా ప్రయత్నిస్తున్నారు ఇతనినుంచి బకాయిలు వసూలుకు ఉద్యోగస్తులు కూడా పూనుకోవడంలేదు

యీ గ్రామంలో కాంగ్రెసునుపునఃప్రతిష్ఠ చేయాలని వెనుకటిలాగా తమపెత్తనాన్ని చలాయించేందుకు భూస్వాములు తంటాలు పడుతున్నారు కాని ప్రజలు వారి ఆజలు సాగనీయడంలేదు

వెయ్యిమంది వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించేందుకు నిర్ణయం

కాంగ్రెసును బతికించడానికి భూస్వాములు ఎన్ని తంటాలు పడుతున్నప్పటికీ గ్రామంలో వెయ్యిమందిని వ్యవసాయ కార్మిక సంఘంలోసభ్యత్వం చేర్పించేందుకు కార్యకర్తలంతా ఉత్సాహంగా కదిలి పని చేస్తున్నారు తాము తీసుకున్న కోటాను మించి సభ్యత్వం చేర్పించేందుకు కృషి సల్పుతున్నారు.

బుచ్చిరామయ్య మెమొరియల్ హాల్

ఖమ్మం, డిసెంబరు 29

ఇటీవలి మోటారు సైకిల్ ప్రమాదంలో మరణించిన యువ కమ్యూనిస్టు నాయకులు నాపూరి బుచ్చిరామయ్య జ్ఞాపకార్థం ప్రజలచే నిర్మింపబడుతున్న "బుచ్చిరామయ్య మెమొరియల్ హాల్"కు జనవరి 2 వ. తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు శంకుస్థాపనగావిస్తారు. అదేరోజు బుచ్చిరామయ్య స్మారక స్తూపాన్నికూడా ఆవిష్కరిస్తారు.

లైసెన్సులులేని ధాన్యం మిల్లులపై నిషేధం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, డిసెంబరు 28

లైసెన్సులులేని ధాన్యం మిల్లులను నిషేధించడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

మంత్రివర్గ ఉపసంఘం యీనిర్ణయాన్ని చేసింది

ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే నాయకత్వానగల ఈ ఉపసంఘం హైకోర్టు రద్దుచేసిన పశ్చిమ బెంగాల్ ధాన్యం మిల్లుల పరిశ్రమ (రెండో సవరణ) చట్టం వలన ఉత్పన్నమైన సమస్యలను చర్చించింది

సభలు- సమావేశాలు

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ విస్తృత సమావేశం రాజమండ్రి రీజెన్సీ హోటల్ పెంటల్ శ్రీ వెంకటేశ్వరస్వామి మండపంలో 31-12-74 మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమగును. ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ హాజరవుతారు.

• • •

కరీంనగర్‌జిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల ముఖ్య కార్యకర్తల సమావేశం జనవరి 4 వ తేదీ ఉదయం 10 గంటలకు గోదావరిఖనిలో యువజన సమాఖ్య కార్యాలయంలో జరుగుతుంది రాష్ట్ర నాయకులు శ్రీ ఎ పుల్లారెడ్డి హాజరవుతారు.

• • •

వరంగల్‌జిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల కార్యవర్గం, సమితుల సమావేశం జనవరి 5 వ తేదీ ఉదయం 10 గం. లకు జిల్లాకమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. శ్రీ ఎ. పుల్లారెడ్డి హాజరవుతారు.

• • •

తూర్పు గోదావరిజిల్లా యువజన కార్యవర్గం సమావేశం రాజమండ్రిలో డిసెంబరు 31 న జరుగుతుంది

• • •

జనవరి 2 న విజయవాడలో కృష్ణా జిల్లా యువజన కార్యకర్తల సమావేశం జరగనున్నది ఆఫీసులో జరుగుతుంది.

• • •

న్యూస్‌పేపర్లలో జనవరి 5 వ తేదీన నల్గొండజిల్లా యువజన కార్యకర్తల సమావేశం జరుగుతుంది

పై యీ మూడు సమావేశాలకు ప్రదేశ్ యువజన సమాఖ్య నాయకులు శ్రీ కె ప్రభాకరరెడ్డి హాజరవుతారు.

మధ్యంతర ఎన్నికలపై కరుణానిధి వ్యాఖ్య

మద్రాస్, డిసెంబరు 28

పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు జరిగితే అందుకు డి. యం కె సిద్ధంగా వుంటుంది తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ అన్నారు

పత్రికా విలేకరుల ప్రశ్నకు సమాధానం చెబుతూ "మధ్యంతర ఎన్నికలు ఒకవేళ జరిగితే దాదాపుగా, దానిని గురించి అలోచించడానికి తగిన వ్యవధికూడాలేదు" అని అన్నారు

ఒకవేళ వస్తే దానిని ఎదుర్కొనడానికి సిద్ధంగానే వున్నాం అని కూడా అన్నారు.

దొంగతనంగా విద్యుత్ వాడినందుకు శిక్షలు

హైదరాబాద్, డిసెంబరు 28

చిత్తూరు జిల్లా బంగారుపాళెం తాలూకా నాంపల్లె గ్రామానికి చెందిన శ్రీ బి. రంగస్వామినాయుడు, అగ్రహారం పల్లెకు చెందిన శ్రీ జి శ్రీరాములునాయుడు తిమ్మోజిపల్లికి చెందిన శ్రీ సి రాజమాణిక్యం నాయుడు దొంగతనంగా విద్యుచ్ఛక్తిని వాడటాన్ని విద్యుత్‌బోర్డు విభాగాలు ఇంత సీట్లు పట్టుకున్నాయి.

ఈ కేసులో వారికి చిత్తూరు జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మూడు మాసాలు జైలుశిక్ష విధించారు

భీమవరంలో నాటిక పోటీలు

భీమవరం, డిసెంబరు 24

భీమవరం అభ్యుదయ ప్రజానాట్య మండలి ఆధ్వర్యాన మార్చి 24, 25, 26 తేదీలలో 15 వ వార్షికోత్సవ నాటికపోటీలు భీమవరంలో జరుగుతాయి, ఈ పోటీలలో ఆంధ్రులు ప్రదర్శించదలచిన నాటికలు పాల్గొనవచ్చును. ఉత్తమ నాటికకు రు. 250/ లు, ద్వితీయ ఉత్తమ నాటికకు రు. 150/ లు నగదు బహుమతులు ఇవ్వబడును. దరఖాస్తులు జనవరి 20 వ తేదీ వరకు స్వీకరించబడతాయి.

వివరములకు అభ్యుదయ ప్రజానాట్య మండలి, కె. యల్. నారాయణ, 10 వ వార్డు, భీమవరం. పశ్చిమ గోదావరిజిల్లాతో సంప్రదించవచ్చును.

పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం

భీమవరం తాలూకా కస్పాకోడేరు సమితికి చెందిన అణాకోడేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయం భవనమునకు స్థానిక శాసన సభ్యులు శ్రీ బి హెచ్ వీరయ్య కుమార్‌రాజా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భములో జరిగిన సభలో గ్రామస్థుల సహకారం కావాలని, పేద ప్రజలకు, హరిజనులకు భూపంపకంలో న్యాయం కలుగజేస్తామని అయనన్నారు. శ్రీ కె. కరభయ్యగారు వందన సమర్పణ చేశారు.

మున్సిపాల్టీల ప్రాంతీయ డైరెక్టర్లు సమావేశం

పురపాలక సంఘ రీజినల్ డైరెక్టర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యంకు ఇక్కడ సన్మానసభ జరిగింది.

తనకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం మున్సిపాల్టీ అకౌంటింగ్‌పై ఎక్కువ అధికారం వచ్చేలా చూడగలమని అన్నారు.

మున్సిపల్ సెక్రటరీ ఆఫీసర్, శ్రీ సుబ్రహ్మణ్యంకు పరిషత్తు చేశారు. ఇంజనీరు వందన సమర్పణ చేశారు.

ముస్లింలీగ్ కోర్కెలు కేరళ ఐక్యసంఘటనకు భంగకరంకావు

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి ప్రకటన

క్విలన్, డిసెంబరు 28

కేరళ పశ్చిమప్రాంతపు ఐక్యసంఘటనలోని ఏ భాగస్వామి పార్టీ యితర పార్టీలపైతమ ఏకపక్ష నిర్ణయాలను రుద్దరాదని భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సయ్యిత్ నేడిక్కడ చెప్పారు.

ఏ పార్టీయైనా అలా చెయ్యడానికి ప్రయత్నిస్తే అందువల్ల సంభవించే పరిణామాలకు తాము బాధ్యులంకామని ఆయన తెలిపాడు.

కేరళ పశ్చిమప్రాంతపు ఐక్యసంఘటనలోని ఏ భాగస్వామి పార్టీ యితర పార్టీలపైతమ ఏకపక్ష నిర్ణయాలను రుద్

భారత విదేశాంగ విధానం

—హక్సర్ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 27

ఏ దేశం విదేశాంగవిధానానికైనా ఆ దేశం లోని ఎదిగిన తరానికి ప్రాతినిధ్యం వుండాలని, ఈ అంశాన్ని గమనించిన విదేశాంగ విధానం ఫలప్రదం కాగలదని ప్రధాని శ్రీమతి గాంధీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. హక్సర్ నేడిక్కడ స్పష్టీకరించారు.

"భారత విదేశాంగ విధాన పరిణామం" అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

ఆ దేశంలోని కోట్లాది ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని ఏ విదేశాంగ విధానమైనా ఒక్కసారిగా కూడా ముందుకు వేయబడినది భారతదేశ చరిత్రలో దీర్ఘకాల అనుభవం, అనిశ్చిన్నత దేశంయొక్క అభిరుచి ధోరణిల రూపాన ప్రవహించేయాయని శ్రీ హక్సర్ అన్నారు.

భారత విదేశాంగ విధానానికి సంబంధించిన తటస్థవాదం, పంచశీల, విదేశాల పత్తనం వగైరా అంశాలన్నీ మనవైపరి ప్రాముఖ్యమైన అంశంగా వుండుండని ఆయన అన్నారు.

మానవుడు కదలించే ఉద్రేక, ఉద్వేగాలను లెక్కలోని తీసుకోని విదేశాంగ విధానాలు విఫలం పాలుకాక తప్పదన్నారు.

ప్రస్తుత రిజర్వు పూర్వార్థంలో మానవ చైతన్యం శాస్త్రీయ సాంకేతిక ప్రగతికంటె అత్యంత వేగవంతమైన అభివృద్ధి చెందిందన్నారు.

భారత విదేశాంగ విధానానికి రూపురేఖలు దిద్దిన కీ॥ శే॥ జవహర్‌లాల్ నెహ్రూ ఉదు తెలిపారు.

ఉబ్బసమునకు ఔషధము

రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ రాజకీయ, సాంఘిక నాయకుడు కీ॥ శే॥ కంటూనాథ్‌గారి మనుమడు శ్రీ కేశవమోహన్‌లాల్‌చే ఉబ్బసము నిర్మూలించే ఔషధము ఉచితముగా మీదలకు పంచిపెట్టబడుతుంది. ఈఔషధము శ్రీ కంటూనాథ్‌కు ఒక సన్యాసిచే యివ్వబడెను. ఆయనచే 40 సంవత్సరములకు పైగా ఉచితముగా పంచిపెట్టబడుతూన్నది. ఆయన ఈ సేవను ప్రభుత్వం గుర్తించి పెన్షన్ ఏర్పాటుచేసింది. కాని ఈ సాంఘిక పేద తన మనుమునికి అప్పగించి ఆయన సన్యాసిగామారెను. ఇప్పుడు ఆయనమనుమడు ఈ సేవను కొనసాగిస్తూ ఈసేవకు సహాయ సహకారము అందించవలసిందిగా దనిమిని కోరుతున్నాడు. అనేకమంది ఉబ్బసవ్యాధి గ్రస్తులు, క్రానిక్ వ్యాధిగ్రస్తులు ఈ మందును సేవించి మూడు రోజులతీసుకొని బాగుపడ్డారు. వ్యాధిగ్రస్తులు ఈ క్రింది వారికి ఇంగ్లీషులో వ్రాయగలరు.

శ్రీ కేశవమోహన్‌లాల్

పి. బి. నెం 11463,

కలకత్తా-6.

వాహనాల పన్ను చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్

విజయవాడ, డిసెంబరు 28

విజయవాడలో రీజినల్ ఆఫీసులో కొరవడిన ప్రత్యేక క్యాష్ కౌంటర్‌లో మోటారు వాహనాల పన్ను చెల్లించవచ్చని ఆర్. టి. వో శ్రీ కేశవప్రసాద్ నేడిక్కడ ప్రకటించారు.

వాహనాల యజమానుల సౌకర్యార్థం విజయవాడలో మొట్టమొదటిసారిగా ఈఏర్పాటు చేయబడిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ కార్యాలయం ముందు సత్యాగ్రహం

ఇంఫాల్, డిసెంబరు 27

అస్సామ్ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల ప్రతిపాదనను నిరసనగా జనవరి 6 వ తేదీన జిల్లాకాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పార్టీ కార్యాలయముందు సత్యాగ్రహం చేస్తారని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కొయిరెంగ్‌సింగ్ నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ రాజకుమార్ వీర్‌చంద్రసింగ్ ఇంఫాల్ శ్రీ కన్హాయ్‌సింగ్ అధ్యక్షతనజరిగిన పి.సి.సి సమావేశంలో పై నిర్ణయం తీసుకొన్నట్లు ఆయన తెలిపారు.

ప్రస్తుతమున్న పి. సి. సి. ని రద్దు చేసి, అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేయడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు వ్యతిరేకంగా వున్నారని, నిర్ణయించిన ప్రకారం పి. సి. సి. ఎన్నికలు జరపాలని కోరుతున్నారని ఆయన తెలిపారు.

ఉగాదినాడు ప్రపంచ తెలుగు మహాసభ

హైదరాబాద్, డిసెంబరు 28

ప్రపంచ ప్రపంచ తెలుగు మహాసభ వచ్చే ఏప్రిల్ మాసంలో ఉగాదినాడు(తెలుగు కొత్త సంవత్సరం) హైదరాబాద్‌లో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడిక్కడ పెల్లడించారు,

పెద్దసంఖ్యలో పరిశీలకులతోపాటు 1500 మంది ప్రతినిధులు మహాసభకు హాజరవుతారని మలేషియా ఇండోనేషియా, జెకోస్లొవేకియా, మారిషస్, సింగపూర్, ఫిజి, ఘానా, శ్రీలంక, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, హాలెండ్, ఉత్తర కొరియా, అమెరికా, సోవియట్ యూనియన్‌ల నుండి 100 మంది ప్రతినిధులతోపాటు, మరింత మంది పరిశీలకులు హాజరవుతారని శ్రీ కృష్ణారావు తెలిపారు.

ఆంధ్రా యూనివర్శిటీ పి. హెచ్.డి. డిగ్రీ

విశాఖపట్నం, డిసెంబరు 28

శ్రీమతి కె ఆక్సిన్ వడిలోకన వత్రానికి ఆంధ్రా యూనివర్శిటీ అమెరికా పి. హెచ్. డి. డిగ్రీ ఇచ్చింది.

డి. ఎ. పెంపుకై డిమాండ్

శ్యామసుందరరావు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 28

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యాన్ని మంజూరు చేయడంలో జాప్యం చేస్తూ ప్రభుత్వం అమలపరిస్తున్న మొండివైఖరిని రాష్ట్రోద్యోగుల సంయుక్త కార్యాచరణమండలి కన్వీనర్ శ్రీ ఎ. శ్యామసుందరరావు తీవ్రంగా ఖండించారు.

అధిక ధరలతో పతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు యివ్వబోతున్న అనేక యిబ్బందులకు గురయ్యారని, ప్రస్తుత పరిస్థితులను వారు ఊరికే మాత్రం సహించలేరని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. తన ఉద్యోగులను యిన్ని ఇక్కట్లకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చాలా క్రూరమైనదే తప్ప మరేం కాదని ఆయన విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగులతో సమానంగా డి. ఎ. మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. లేక పోయినట్లయితే ఉద్యోగులు ఆందోళన వద్దకులను చేపట్టవలసివస్తుందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల వాయకుల డిమాండ్

రాష్ట్ర టీచర్ల యూనియన్ అధ్యక్షవర్గ సభ్యులు శ్రీయుతులు శ్రీ జి. బాస్వామి యం. గోపాలరావు సంయుక్త ప్రకటన చేస్తూ కేంద్ర ఉద్యోగులతో సమానంగా అన్ని కేటగిరీల ఉపాధ్యాయులకు యితర ఉద్యోగులకు కరువుభత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. డి. ఎ మంజూరు చేయడంలో జాప్యం చేస్తూ ఉద్యోగుల జీతాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటున్నదని వారు విమర్శించారు.

వెంటనే డి. ఎ మంజూరు చేయకపోయినట్లయితే ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళనకు పూనుకొనగలరని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

పొగ త్రాగటం హానికరం

వైద్య మహాసభ హెచ్చరిక

కరీంనగర్, డిసెంబరు 27

పొగత్రాగడం ఆరోగ్యానికి హానికరమని వలిలో అత్యధికంవలన, ఉత్పత్తి దెబ్బ తింటుందని అఖిల భారత వైద్య మహాసభ హెచ్చరించింది.

సిగరెట్ పాకెట్లమీద "సిగరెట్లు త్రాగడం ఆరోగ్యానికి ప్రమాదం" అని హెచ్చరించే లేబిల్సును అంటించడానికి వీలుగా వచ్చే పార్లమెంటులో బిలును ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానించింది.

ప్రధానివద్దకు జర్నలిస్టుల రాయబారం

బొంబాయి, డిసెంబరు 28

"ప్రెస్ అన్నల్" గ్రూపు పత్రికల యాజమాన్యంలో వచ్చినవివాదాన్ని పరిష్కరించటంలో తోడ్పడ చేసుకోవలసిందిగా ప్రధాన మంత్రిని నేడిక్కడ కలుసుకున్న జర్నలిస్టుల ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది.

యస్. ఏ యస్. పత్రిక అసిస్టెంట్ ఎడిటర్, ఐ. యస్. జల్లా, కె. అధ్యక్షులు అయిన శ్రీ యస్. బి కోల్హేను వర్కింగ్ చేయటాన్ని విరసిస్తూ డిసెంబరు 23 నుండి ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు.

ప్రతినిధి వర్గంలో బొంబాయి ఏ. ఏ. సి. అధ్యక్షులు శ్రీ రజనీకర్, శ్రీ కోల్హే, శ్రీ పృథ్వీర్ ఘోష్‌లు వున్నారు.

ఈ విషయాన్ని పరిశీలించగలనని ప్రధానమంత్రి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

బంగారం స్వాధీనం

బళ్ళారి, డిసెంబరు 28

ఇక్కడి ఒకవ్యాపారి నివాసగృహంపై వెంట్రల్ ఎక్సైజ్ అధికారులు నేడు దాడి చేసి రు. 1.4 లక్షల విలువగల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వ్యవసాయ కార్మిక సమావేశాలు

—కడప, గూడూరులలో

కడప, డిసెంబరు 28

కడపజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ యస్. రామచంద్రారెడ్డి అధ్యక్షతన కడపలో 18 వ తేదీ సాయంత్రం జరిగింది. తెలంగాణ మహాసభ అనంతర కృషిని సమీక్షిస్తూ ఆ దృక్పథం జిల్లాలో సాంఘిక దౌర్జన్యాలు, కరువు, కాటారెడ్డి పడుమ్పులో సంఘం సాధించిన విజయాలను గుర్తుచేసి వీటిని ఆధారంగా జిల్లాలో వ్యవసాయ కార్మిక వుద్యమాన్ని విస్తరింపచేయుటకు అవకాశమున్నదని చెప్పారు. జిల్లా మొత్తంమీద 8 తాలూకాల్లో జనవరి అఖరులోగా 11 వేల వ్యవసాయ కార్మిక సభ్యత్వం చేర్చుదామని, ఇందుకుగాను అన్ని తాలూకాల్లోనూ కార్యకర్తల సమావేశాలు జరుగుటకు కార్యక్రమం వేసుకోబడింది. క్రమదానంద్వారా గానీ, నగదు వసూళ్ళద్వారాగానీ రు. 3 వేలు సంఘ నిధి వసూలుచేయుటకు తీర్మానించబడింది

నీటి తీరువా, యూజీస్టులను పెంచుతూ యిటీవల జారీ చేయబడిన ఆర్డినెన్సులు విడ్డూరాలు రహితమైన సన్నుల బాధాన్ని మోసుతున్నాయని విమర్శిస్తూ వాటికి బదులు రాష్ట్ర కమిటీ సిఫార్సులు అమలుజరపాలని, రైతులకు రాయితీలు అమలుజరపాలని తీర్మానించింది.

గూడూరులో

గూడూరు, డిసెంబరు 25

నెల్లూరుజిల్లా గూడూరు డివిజన్ వ్యవసాయ కార్మిక సదస్సు గూడూరు జి. సుబ్రాయుడు కల్యాణ సదన్‌లో ఈ నెల 24న శ్రీ జక్కంల అదిశేషయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 250 మంది వ్యవసాయ కార్మికులు హాజరైనారు. జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షుడు శ్రీ వర్ణవేణయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని పటిష్టం చేయవలసిన అవసరం తెలియజేస్తూ మొదట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐదు భూములను కూడా వేలం వేస్తామన్నదనీ, అలా వేలంవేస్తే ఐదుగురు పాలాలుకూడా ధనవంతులే దక్కేటవని, వ్యవసాయ కార్మికసంఘ ఆందోళన వలితంగానే ఐదుగురు పేదలకు దక్కుతున్నాయనీ, కాబట్టి గ్రామగ్రామాన వ్యవసాయ కార్మికులు ఉప్పెనలాగా లేచి సంఘాన్ని బలపర్చుకోవాలనీ అన్నారు.

సమ్మెట జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య ప్రసంగం మొత్తంమీదనే పెట్టుబడిదారీ విధానమెలా నష్టపోతూవున్నదీ ప్రజాశక్తులెలా విస్తరించి ముందుకు సాగుతున్నదీ వివరించారు. శ్రీ పి. పి. సుబ్బయ్య (డివిజన్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి) విజయవాడలో జరుగనున్న కమ్యూనిస్టు పార్టీ 10 వ కాంగ్రెసు ప్రాముఖ్యత తెల్పారు.

గ్రామగ్రామాన రేషనుడిపోలు పెట్టాలనీ అడిపోలకు వరవరాలేవీ వియ్యం కొటాను పెంచాలనీ. గూడూరు డివిజన్ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి కరువుసహాయం కల్పించాలనీ, భూస్వాములు కాజేసియున్న దొంగపట్టాలు బయటపడులాగా అ జరుగుపేదలకు యివ్వాలనీ, అక్షేపణలేని పారెస్టు బండ్లు పేదలకు పంచాలనీ, వెనుకబడిన కులాలవారికి యిళ్లు నిర్మించియిచ్చే కార్యక్రమం త్వరితం చేయాలనీ తీర్మానించారు.

ఊరేగింపు

సమావేశ అనంతరం 300 మందిప్రజలు ఎర్రజండాలు చేబూని పూరెగింపుగా పురవీధులన్నీ తిరిగి గూడూరు రెవిన్యూ డివిజనలు ఆఫీసరుగారి వద్దకువెళ్ళి పై కోర్కెలన్నింటిపైన మెమొరాండాలు యిచ్చి రెండు గంటలు మాట్లాడారు. ఆర్. డి. ఓ అన్ని విషయాలు సావధానంగా విని తగు తర్యలు తీసుకుంటామన్నారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువద్దకు వెళ్ళిన రాయబార వర్గానికి శ్రీయుతులు పి. రామకోటయ్య, పి.వర్ణవేణయ్య, సి.పి. సుబ్బయ్య పి.హెచ్. రమణయ్య, జక్కంల అదిశేషయ్య, బద్దెపాటి వెంకటసుబ్బయ్య నాయకత్వం వహించారు.

కనుపూరు కాల్వ పథకం పూర్తి చేయటంలో జాప్యం

రాష్ట్ర ఆర్థికమంత్రి విచారం

నెల్లూరు, డిసెంబరు 25

కనుపూరు కాలవ పథకాన్ని పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యంపట్ల ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి విచారం వ్యక్తం చేశారు.

ఈ పథకాన్ని వెంటనే పూర్తిచేయాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమైనదేనని, రాష్ట్ర ఇరిగేషన్ ప్రణాళికా పెట్టుబడులలో దానికి చోటివ్వాలని ఆయనన్నారు.

ఆ పథకాన్ని పూర్తిచేసేందుకు పూర్తి సహకార ముంటుందని, అన్ని అంశాలను పరిశీలించి విధుల కేటాయించే విషయాన్ని పరిశీలించగలమని ఆయనన్నారు.

ఇక్కడకు సమీపంలోనున్న వెంకటాచలం గ్రామంలో రైతుమహాసభను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు మహాసభకు పార్లమెంటుసభ్యులు శ్రీ పి. పార్థసారథి అధ్యక్షత వహించారు.

మంత్రికి వెంకటాచలం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి సత్కారం చేస్తారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ, భూమిలేని వసూళ్ళను మార్చి నెలవరకు పాయిదా వేయవలసిందిగా రెవిన్యూ అధికారులను ఆదేశించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు,

200 మంది పేదలకు చౌకరకం బట్టలను మంత్రి శ్రీ రంగారెడ్డి పంచిపెట్టారు

ప్రాంతీయ అసమానతల తొలగింపుకు కృషి

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడంద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగింపుకు కృషిచేయడం జరుగుతున్నదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఇందుకూరిపేట పంచాయతీ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ సందర్భంగా మాగాణి భూములు, వాణిజ్య పంటలపై పన్నులు పెంచటాన్ని ఆయన సమర్థించారు.

శ్రీ రంగారెడ్డికి, శ్రీ అనం భక్తవత్సల రెడ్డి స్వాగతం పలికారు,

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాల కృష్ణారెడ్డి ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, ఎడ్యుకేషన్ సబ్‌సిడీలను సమీక్షించారు, షట్కూర్ పథకం క్రింద విధుల కేటాయింపులో నెల్లూరు జిల్లాకు అన్యాయం జరిగిందన్నారు.

కావనమండలి సభ్యులు గునుపాటి రామచంద్రారెడ్డి, పి. ఆర్. జి. కె. యాచేంద్ర, జి. సుబ్బరామిరెడ్డి కూడా ప్రసంగించారు,

పంచాయతీరాజ్ పునర్వ్యవస్థీకరణ

గత 15 సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో వుంచుకొని, పంచాయతీరాజ్ సంస్థల పని తీరును మెరుగుపరచేందుకు వీలుగా పునర్వ్యవస్థీకరించటం జరుగగలదన్న ఆశాభావాన్ని ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి వ్యక్తం చేశారు.

పొదలకూరుపేట పంచాయతీ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధం అన్నారు.

అత్యవసరమైన వసతులతోనే సమాజ కనీస అవసరాలను తీర్చేందుకు, మిగిలిపోయిన ఇరిగేషన్ పథకాలను పూర్తిచేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి శ్రీ అనం భక్తవత్సల రెడ్డి అధ్యక్షత వహించారు.

అభివృద్ధికార్యక్రమాలకు పేదరికంపోయిన జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ నిధులను వినియోగించే విషయాన్ని పరిశీలించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు

ఈ సమావేశంలో శ్రీయుతులు యం. వెంకటరత్నం నాయుడు, పి. పట్టాభి రామయ్య (బి.డి.ఓ) కె శేషయ్య నాయుడు ప్రసంగించారు.

భూగర్భ జలవనరులు

రాష్ట్రంలో వి అన్నివెనుకబడిన ప్రాంతాలలోనూ భూగర్భ జలవనరులను వెలికితీసే బృహత్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిశీలిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలియచేశారు.

ఇందుకు గాను అవసరమైన విధుల కేటాయింపును అధిక ప్రాముఖ్యతనివ్వగలమని ఆయనన్నారు.

రాపూరు పంచాయతీ సమితి జనరల్‌బాడి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యం. గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

రాపూరు గ్రామస్థులు మంత్రికి సమర్పించిన మెమొరాండానికి సమాధానమిస్తూ శ్రీ రంగారెడ్డి వచ్చే ఎడ్యా సంవత్సరం నుండి రాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను నెలకొల్పుటజరుగుతుందన్నారు.

సమావేశంలో శ్రీయుతులు యం. అదినారాయణరెడ్డి, యం. సిద్ధయ్య, జి. తుంగ శేఖరరెడ్డి, ప్రసంగించారు.

హేమలతా జౌళిమిల్లు కార్మికులకు బోనస్

గుంటూరు, డిసెంబరు 28

గుంటూరుజిల్లా పెదకాకానిలో గల హేమలతా జౌళి మిల్లు కార్మికులకు ప్రత్యేకమైన పండుగ సందర్భంగా 1973-74 సంవత్సరానికి 20 శాతం బోనస్ యివ్వడమే కాక మామూలు కార్మిక సంఘ ప్రతినిధులకు గత వారంలో ఒప్పందం కుదిరింది.

మిల్లు చరిత్రలో 20 శాతము బోనస్ యివ్వడం యిదే ప్రథమం. గత సంవత్సరం 13 3/4 శాతం మాత్రమే యివ్వబడింది. ఈ మిల్లులో 750 మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు.

ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా జరిగిన కార్మికుల సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి గంగాధరరావు విజయవాడలో జరుగనున్న భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభలు విరాళాల ఉద్యమంగా యివ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు, ఉద్యోగులు కలసి మొత్తం పదివేలరూపాయలు విరాళాలివ్వగలమని ప్రకటించి 23.12.74 న బోనస్ యిచ్చిన సందర్భంగా రు. 6,974/-లు వసూలుచేసి యిచ్చారు మిగతా మొత్తం జనవరి 12 లోపుగా ఎరెన్స్ లీవు వేతనాలు ఎడ్వాన్సులో వసూలుచేసి యివ్వగలమని హామీయిచ్చారు. గత సంవత్సరం పార్టీ నిధికి ఇక్కడ నాలుగువేల రూపాయలయిచ్చారు.

ఆనందం, ఉదారంగా పనాలిచ్చిన కార్మికులకు, వసూలుచేసిన కార్యకర్తలకు జిల్లా కమ్యూనిస్టుసమితి అభినందనలు తెలుపుతూ ఒక ప్రకటన చేసింది.

రేడియో

మంగళవారం డిసెంబరు 31

శక 1896 సం. పుష్య 10

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (7140 కిలోసై)

6.00 వందేమాతరం; 6.05 మంగళధ్వని 6.10 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు, కృష్ణశాస్త్రి కృతులు; 7.15 జంత్ర సమ్మేళనం; 7.30 సంగీత శిక్షణ; 7.50 సంగీత సుధ 7.45 చిత్రసీమ: ఇంటి దొంగలు సోము, రాము, జీవితం; 12.05 మండా సావిత్రి; 1.10 చిత్రసీమ: పిలి, బంగిపోటు దొంగలు, ప్రేమలు - పెళ్ళిళ్ళు, పి. బి. శ్రీనివాస్; 5.30 డి సరోజ; 7.45 గీతమాలిక; 8.00 అందరూ అందరే - నాటిక; 8.30 డి. సరోజ; 9.30 సంగీతోత్సవం (మద్రాసు నుండి రిలే); 11.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

6.00 వందేమాతరం; 6.05 భక్తిరంజని దేశభక్తి గీతం, తిరుప్పావై పాశురము, స్వాతి తిరునాళ్ కీర్తనలు, ఆంజనేయస్తుతి; 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు); 7.30 భక్తి ఫిల్మ్ గీతాలు: విప్రనారాయణ, వీరాంజనేయ; 8.20 పి. పద్మావతి శేషరావు: వయోలిన్; 11.45 చిత్రతరంగిణి; 12.05 పి. పద్మావతి శేషరావు: వయోలిన్; 2.10 చిత్రతరంగిణి; 5.30 హైదరాబాద్ వలె; 6.20 లలిత సంగీతం; 7.45 యువవాణి - లలిత సంగీతం; 8.33 ఈ రోజు సాయంత్రంలో; 9.45 సంగీతోత్సవం (మద్రాసు నుండి రిలే) 10.30 సమాప్తి.

స్మగ్లింగ్ వ్యాపారం నిరోధం

సుబ్రహ్మణ్యం ప్రకటన

మద్రాసు, డిసెంబరు 27

ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలవల్ల స్మగ్లింగ్ సడ్డి పెరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు

ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, దీనిని అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పర్యటిస్తుందని, దీనిని పూర్తిగా నిర్మూలించడం కూడా సాధ్యమని ఆయన అన్నారు.

గుప్తధనాన్ని ప్రోగు పరచేందుకు స్మగ్లింగ్ దోహదం చేస్తుందని, దానిని ఎంత మేరకు అరికడితే అంతవరకు గుప్తధనం ప్రోగుపడడం కూడా అరికట్ట బడుతుందని చెప్పారు.

ప్రముఖ స్మగ్లర్లందరిని నిర్మూలనం చేయడం జరిగింది, స్మగ్లర్లు ఏకధాటిగా ఆస్తులను సంపాదించారనీ, ఎవరి పేర్లతో ఈ ఆస్తులు వున్నాయి అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇదిసులభమైన విషయంకాదు. అయితే ప్రభుత్వం తగిన అధికారాలతో ఈ పరిశీలనను జరుపుతున్నదని ఆయనన్నారు.

ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల స్మగ్లర్లు తమ కార్యకలాపాలను బొంబాయి నుండి కన్యాకుమారికు మార్చివేశారనే వదంతు లున్నాయి ఈ విషయంపై ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు.

స్మగ్లింగ్ వ్యతిరేక కార్యకలాపాల నిమిత్తం వచ్చే మార్చి నాటికి నేరంగా పోయే 20 నౌకలను ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఇటువంటి నౌకలు మొత్తం నంద వరకు అవసరమౌతాయి. అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జాతీయ వేతన విధానం

జాతీయవేతనవిధానరూపకల్పనకు సంబంధించి ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకోవలసి వుందని ఆయనన్నారు.

సభలు-సమావేశాలు

తెనాలి తాలూకా ప్రజానాట్యమండలి ప్రథమ మహాసభ జనవరి 12 వ తేదీన వేమూరు గ్రామంలో జరుగుతుంది.

న్యాయవ్యవస్థలో సమూల మార్పులు

అచ్యుతమీనన్ విజ్ఞప్తి

తిరువనంతపురం, డిసెంబరు 28

మెజారిటీ ప్రజల కోర్కెల కనుగుణంగా అవసరమైన రాజ్యాంగ సవరణలు చేసైనా దుర్గు పీడితమైన న్యాయ వ్యవస్థను సమూలంగా మార్చాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీఅచ్యుత మీనన్ నేడిక్కడ కోరారు.

అఖిల భారత లా టీచర్స్ అసోసియేషన్ 14 వ మహాసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రజలందరి కనీస అవసరాలను తీర్చేందుకు వీలుగా సామాజిక ఆర్థిక మార్పులు తీసుకరావలసిన మంచి సమయమని ఆయనన్నారు

ప్రస్తుత న్యాయ వ్యవస్థవల్ల ఈ మార్పులను వ్యతిరేకించే వారు మాత్రమే లాభపడ్డారని ఆయనన్నారు.

నూతన జౌళి విధానం

త్రివేండ్రం, డిసెంబరు 28

నూతన జౌళి విధానాన్ని వారం రోజులలోపుగా కేంద్రప్రభుత్వం ప్రకటిస్తుందని జౌళి కమిషనర్ శ్రీ యస్ కె వాగ్లే నేడిక్కడ చెప్పారు.

రాజస్థాన్ టెక్స్‌టైల్‌మిల్స్ అసోసియేషన్ 15 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

మూడు, నాలుగు సంవత్సరాల వరకు సూలను వ్యేత్రగా ఎగుమతి చేయటాన్ని అనుమతించడం జరగదని ఆయనచెప్పారు.

పెరు నాశనం చయించిన ఎస్. ఐ.

వరంగల్, డిసెంబరు 24

వరంగల్‌జిల్లా వరకాలబాలూకా మెట్టుపల్లి హరిజనులు రెండునెలల క్రితం ప్రభుత్వ బంజరులో తెల్లకొన్న పిత్తనం పేకాడు.

అయితే ఈనెల 19 న గ్రామ పెత్తందార్లు ఆ పైరును ధ్వంసం చేశారు. మొదిళ్ళపల్లి సబ్‌ఇన్‌స్పెక్టరు స్వయంగా వారిపక్షం వహించి హరిజనుల పైరును ధ్వంసం చేయించాడు.

ఎస్. ఐ. స్వయంగా గట్టున నిలబడి పైరు నిర్ధ్వంస కార్యక్రమాన్ని జరిపించాడు.

సూపర్ పాప్యులారిటీ కంటెస్టు

మొత్తం 34 గల నమూనా. ఎంట్రీపీ లేదు— మీరు బహుమతి తప్పక గెలవండి.

5	8	11	10
12	9	6	7
14	15	4	1
3	2	13	16

మొదటి బహుమతి : ఒకరాజదూత్ మోటార్ సైకిల్ లేక పెరివిజన్ సెట్.
2వ బహుమతి : (200 లేక అట్టర) రు. 275/-లు చేసే 3 బ్యాండు ఆర్ వర్ల్డ్ హి. ఫి. జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్. వగంధర శే.
3 వ బహుమతి : (300) రు. 270/-చేసే టోయోజపాన్ మోడల్ 3 బాండ్‌ఆర్ వర్ల్డుట్రాన్సిస్టర్ వగంధర శే ప్రతిక్రమంలోను తిరిగాంతరము కామన్ 4వబహుమతి. మా ఆఫీసుకు చేరిన మొదటి ఎంట్రీకి రు. 50/- నగదు ప్రమోటర్ల నిర్ణయమే చివరది. 2 రెండు నుండి 17 పదిహేను వరకుగల అంకెలను ఉపయోగించి నిలువుగా, అడ్డంగా, మూలగా ఎటుకూడినా మొత్తం 38 ముప్పదిఎనిమిది వచ్చునట్లు పూర్తి చేయాలి. ఒక అంకె ఒకసారిమాత్రమే వాడాలి. ఎంట్రీలకుసాదాకాగితం వాడాలి. గెలుపొందినవాడు పోస్టేజి, ప్యాకింగ్, లై సెన్సుఫీజు వారే చెల్లించాలి. పరిశీలకుల 45 పైనల స్థానంలు పంపండి. చివరి ముగింపు తేదీ: 18-1-75.

Director, Super Sales (V. A.38), P.O. Box No. 1444, DELHI-6.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

అండర్ ట్రైనింగ్ ఆఫీసర్ల (ట్రాఫిక్ & మెకానికల్) ఉద్యోగాలకు దరఖాస్తులు

ఉద్యోగాల సంఖ్య : ఒక్కొక్కదానికి 5.

అర్హతలు : అభ్యర్థి లేదా వైస్ లేదా కామర్స్ లేదా సోషల్ సైన్సు లేదా ఇంజనీరింగ్‌లో కనీసం సెకండ్‌క్లాస్ డిగ్రీ ఉండాలి రవాణా రంగంలో అనుభవంఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యంఇవ్వబడుతుంది. తెలుగు తప్పనిసరిగా తెలుసుండాలి ఫస్ట్‌క్లాస్ డిగ్రీహోల్డర్లకు ప్రాధాన్యత చూపబడుతుంది.

వయస్సు : 1-7-1975 నాటికి 25 సంవత్సరాలు మించరాదు. షెడ్యూలు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల అభ్యర